TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

మంగళవారం జనవరి 27, 2026 | సంపుటి :01 | సంచిక :12 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




# రాష్ట్రపతి జాతీయ పతాకావిష్కరణ

» భారత ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమర సైనికులకు నివాళులు







» ఢిల్లీలో కన్నులపండువగా 77వ గణతంత్ర దినోత్సవం..

» మిన్నంటిన సంబరాలు

**భారతీయ వెలుగు న్యూఢిల్లీ ప్రతినిధి**

దేశ రాజధానిలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశభక్తి ఉప్పొంగింది. రాష్ట్రపతి జాతీయ పతాకావిష్కరణ అనంతరం సాగిన సైనిక దళాల పరేడ్, వివిధ ఆయుధాలు,కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన, హెలికాప్టర్ విన్యాసాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కన్నులపండువగా 77వ గణతంత్ర దినోత్సవం..మిన్నంటిన సంబరాలు దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవంలో దేశభక్తి అంబరాన్నంటింది. రాష్ట్రపతి జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన వేడుకలు కన్నులపండువగా సాగాయి. కర్తవ్యపథ్‌పై సైనిక దళాల కవాతు ఆద్యంతం ఆకట్టుకుంది. అంతకుముందు, భారత ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమర సైనికులకు నివాళులు అర్పించారు. అనంతరం, వేదిక వద్ద ముఖ్య అతిథులు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లాయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాకు రాష్ట్రపతి ముర్ము స్వాగతం పలికారు. రాష్ట్రపతి భవన్ నుంచి సంప్రదాయక బగ్గీలో ముఖ్య అతిథులతో కలిసి వచ్చిన రాష్ట్రపతి ముర్ము.. కర్తవ్యపథ్ వద్ద వేదికపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ ప్రారంభమైంది.



### త్రివిధ దళాల విన్యాసాలు

పరేడ్‌తో గణతంత్ర దినోత్సవ కవాతు ప్రారంభమైంది. ఈ పరేడ్‌కు లెఫ్టినెంట్ జనరల్ భవ్‌నీశ్ కుమార్ నేతృత్వం వహించారు. సైనిక దళాల కవాతుతోపాటు ప్రచండ్ హెలికాప్టర్?ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే యూనిఫామ్‌తో అశ్వికదళం తొలిసారిగా పాల్గొనడం మరో ప్రత్యేకత. వందేమాతరం థీమ్‌తో సాగిన పరేడ్‌లో దేశ అభివృద్ధి, సాంస్కృతిక వైవిధ్యత, ఆపరేషన్ సిందూర్ గొప్పదనాన్ని చాటేలా పలు ఆయుధ వ్యవస్థలను ప్రదర్శించారు. ఇక ఐరోపాకు చెందిన నలుగురు సైనిక అధికారులు తమ జెండాలతో జీప్సీ వాహనాల్లో పరేడ్‌లో పాలు పంచుకోవడం అతిథులను ఆకట్టుకుంటుంది.

ఈ వేడుకల్లో తొలిసారిగా బ్యాటిల్ ఎరే ఫార్మాట్‌లో భారత ఆర్మీ కవాతును నిర్వహించింది. 61 కావల్రీ దళం, నిఘా కోసం ఉద్దేశించిన రీకానిసెన్స్ వాహనం, ఆపరేషన్ సిందూర్ జెండాతో ధ్రువ హెలికాప్టర్ విన్యాసం దేశసైనిక పాటవాన్ని చాటాయి.

ఈ వేడుక ప్రారంభానికి ముందు భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రాష్ట్రపతి చేతుల మీదుగా అత్యున్నత శౌర్య పురస్కారం అశోక్ చక్రను అందుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన తొలి భారతీయుడిగా శుభాన్షు శుక్లా అరుదైన గుర్తింపు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

# మోదీ తలపాగా.. ఉర్సులా డ్రెస్:



దిల్లీ: దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు.ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు.

పేజీ 2లో ▶

# హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

- తెలంగాణ రైజింగ్-2047: రాష్ట్రాన్ని మూడు ప్రధాన ఎకానమీ జోన్లుగా విభజించి, సరికొత్త అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకోవడం.
- మేడారం అభివృద్ధి: ఈ ప్రాంత అభివృద్ధి కోసం 251 కోట్లు కేటాయించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకానికి పెద్దపీట.



# మేడారంలో న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు..





- అంతర్జాతీయ గుర్తింపు: న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారం జాతరను సందర్శించడం విశేషం. ఆదివాసీ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనుబంధాన్ని ఇది చాటిచెబుతోంది.
- సాంస్కృతిక సమ్మేళనం: మేడారం గద్దెల సాక్షిగా మావోరి తెగవారు తమ సంప్రదాయ "హాకా" నృత్యాన్ని ప్రదర్శించడం, వారితో కలిసి మంత్రి సీతక్క అడుగులు వేయడం ఒక అద్భుతమైన ఘట్టం.
- ప్రకృతితో అనుబంధం: "ఆదివాసీ సంస్కృతికి భాషలు, సరిహద్దులు లేవని.. ప్రకృతిని ప్రేమించే తత్వం అందరినీ ఒకటి చేస్తుంది" అని మంత్రి సీతక్క చెప్పిన మాటలు అక్షర సత్యం.

మేడారం: సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు భక్తులు పోటెత్తుతున్నారు. విదేశాల నుంచి కూడా భక్తులు వచ్చి గద్దెలను దర్శించుకుంటున్నారు. న్యూజిలాండ్?కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు సోమవారం మేడారాన్ని సందర్శించారు. మంత్రి సీతక్క చొరవతో వీరు ఈ జాతరకు వచ్చారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ తమ సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని ప్రదర్శించింది. మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేశారు. ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని.. ప్రపంచంలో ఎక్కడైనా అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని మంత్రి సీతక్క అన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులకు మంత్రి వన దేవతల దర్శనం చేయించారు. వన దేవతల వైభవం, చరిత్రను స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి తెగ ప్రతినిధులను సన్మానించారు.

# నిర్మలమ్మ పద్దు.. లెక్కలేసింది వీళ్లే..!




మరికొద్ది రోజుల్లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. వరుసగా తొమ్మిదోసారి ఆర్థిక పద్దు ను ప్రవేశపెట్టి.. మాజీ మంత్రి పి.చిదంబరం రికార్డును సమం చేయనున్నారు. ఫిబ్రవరి 1న లోక్‌సభ వేదికగా ఆమె చేయబోయే బడ్జెట్ ప్రకటనలపై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీ మూడో హయాంలో ప్రవేశపెట్టనున్న మూడో పూర్తిస్థాయి బడ్జెట్ ఇది. ఈ సందర్భంగా కేంద్ర పద్దు లెక్కలేసిన నిర్మలమ్మ టీమ్ ఎవరో చూద్దాం..!పేజీ 2లో ▶

### తెలంగాణ లోక్‌భవన్‌లో ఎట్‌హోం.. ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం



2లో

### రిపబ్లిక్ డేలో 'సిందూర్' స్పెషల్.. సైనిక సత్తాను చాటిన పరేడ్



2లో

# సంపాదకీయం

## ఏది ఉత్తమ చారిత్రక నవల?

కొన్ని సంవత్సరాల క్రితం ఓ పాత పుస్తకాల షాపులో కురుతలైన్ హైదర్ అనే రచయిత్రి ఉర్దూలో రాసిన 'ఆగ్ కా దర్యా' అనే నవల తెలుగు అనువాదం 'అగ్నిధార' చదువుతుంటే ఆ పుస్తకంలో మార్జిన్స్?లో ఒకచోట కనిపించిన మాట "Retrospective falsification". గతాన్ని తలుచుకొని వగచడం అని అనుకోవచ్చు దాని అర్థం. తెలుగులో చారిత్రక నవల గురించి ఆలోచించినప్పుడు నాకు ఇదే మాట గుర్తు వస్తుంది.

అసలు చారిత్రక నవల అంటే ఏంటి? దాని అవసరం ఏంటి? అని ఒక చరిత్ర విద్యార్థిగా నన్ను నేను ప్రశ్నించుకున్నప్పుడు-- చరిత్ర అంటే మానవాళి చేసిన ఓ గొప్ప ప్రయాణం తాలుకూ కథ అనిపిస్తుంది. దానిని తెలుసుకోవడానికి అకడమిక్ చరిత్ర పుస్తకాలు ఇబ్బడి ముబ్బడిగా దొరుకుతాయి. కానీ, చరిత్ర పుస్తకాలతో వచ్చిన సమస్య ఏంటంటే అవన్నీ సంవత్సరాలు, తేదీలు, సంఘటనలుగా విభజించబడిన ఒక బోరింగ్ సబ్జెక్టుగా కనిపిస్తుంది. అలాంటప్పుడు సామాన్యజనాలకి లేదా పాఠకులకి చరిత్ర మీద ఆసక్తి కలిగించడానికి చారిత్రక నవలలు, సినిమాలు చాలా ఉపయోగపడతాయి. అయితే ఈ సంద ర్భంలో సినిమాలని పక్కనపెట్టి నవలల గురించి మాట్లాడుకుంటే తెలుగులో చారిత్రక నవల అనగానే మొదటగా అడివి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ, నోరి నరసింహశాస్త్రి, ముదిగొండ శివప్రసాద్ పేర్లు గుర్తొస్తాయి. అయితే వీళ్ళందరి రచనల్లోనూ ఉండే ఒక లక్షణం-- గతకాలపు వైభవాన్ని, మనం కోల్పోయిన గొప్ప జీవితాన్ని మనకు అంటే పాఠకులకు ఒక విధంగా చూపిస్తూ పాఠకులకు కొంత మైమరపునూ, "అయ్యో, ఆ కాలంలో మనం లేకపోయామే" అన్న బెంగనూ కలిగించే విధంగా ఉంటాయి. చరిత్ర మీద ఆసక్తి కలిగించడానికి ఈ తరహా నవలలు మొదట్లో కొంత ఉపయోగపడ్డా, ఇవే చరిత్ర అనుకొని పొరబడే ప్రమాదం కూడా ఉంది. గోనగన్నారెడ్డి గజదొంగగా మారి రుద్రమదేవికి సాయం చేశాడని నేను చాలాకాలం నమ్మాను. అది అడివి బాపిరాజు గారి చమత్కారం అని తర్వాత తెలిసింది. ఒకనాటి తెలుగు పాఠకులందరికీ గుర్తు ఉన్న చారిత్రక నవల తెన్నేటి సూరి 'చంఘిజ్?ఖాన్'. ఆ నవల ఆంధ్రపత్రికలో సీరియల్?గా వస్తున్నప్పుడు, ఎవరో పాఠకులు అడిగారట "నువ్వు చంఘీజ్ ఖాన్ కథ రాస్తున్నావా? లేదా వారం వారం ఈ దేశంలో జరిగే రాజకీయాలు రాస్తున్నావా?" అని. మంగోలియా ప్రజలకు తెలుగువారి జీవన విధానం గురించి ఏమీ తెలిసి ఉండకపోవచ్చు గానీ తెలుగు పాఠకులకి మధ్యయుగాల నాటి మంగోల్ ప్రజల జీవన విధానం గురించి చాలా బాగా తెలుసు అంటే అది తెన్నేటి సూరి గొప్పతనం అనే చెప్పుకోవాలి.

ఈ మధ్య వేరే భాషలకి చెందిన కొన్ని విశిష్టమైన చారిత్రక నవలల తెలుగు అనువాదాలు చదివాను. వాటిలో ముఖ్యమైనవి మరాఠీలో శరణ్ కుమార్ లింబాలే రాసిన 'సనాతన్', కన్నడలో వసుధేంద్ర 'తేజో తుంగభద్ర', తమిళంలో జయమోహన్ 'వెళ్లయానై (తెల్ల ఏనుగు)', రా. ముత్తునాగు 'సులుంతీ' నవలలు. వీటిలో 'సనాతన్' నవల మహారాష్ట్ర ప్రాంతంలో జరిగిన చరిత్రాత్మక బీమా కోరేగావ్ యుద్ధానికి ముందు ప్రారంభమై, స్వాతంత్ర్యోద్యమం వరకూ నడుస్తుంది. 'తేజో తుంగభద్ర' విజయనగర సామ్రాజ్య కాలంలో భారత, యూరోప్ దేశాలను కలిపిన వ్యాపారం నేపథ్యంగా నడుస్తుంది. జయమోహన్ 'తెల్ల ఏనుగు' నవల మద్రాస్ నగరం నేపథ్యంలో, 1870లలో బెంగాల్ నుంచి మద్రాస్ వరకూ వ్యాపించిన భయంకరమైన కరువుని కళ్ళకి కట్టినట్టుగా చూపిస్తుంది. రా. ముత్తునాగు 'సులుంతీ' నవల 17వ శతాబ్దంలో మధురై నాయకరాజుల పాలనలో అక్కడ తలెత్తిన రాజకీయ పరిణామాలను చూపిస్తూ, మాధవుడు అనే ఓ మంగలి ప్రధాన పాత్రగా నడిచే కథ. ఈ కథ వస్తుపరంగానూ, రచనాపరంగానూ ఎంతో విశిష్టమైనది. వీటన్నింటిలోనూ పాఠకుడు తనని తాను చూసుకుంటాడు. అప్పటితో పోల్చుకుంటే ఇప్పుడు కాస్త మంచి కాలంలోనే బతుకున్నాం అనే ఓ అవగాహన కలుగుతుంది.

ఆ కోవకి చెందిన నవలలు తెలుగులో ఉన్నాయా? అని వెతికితే, నాకు వెంటనే గుర్తు వచ్చేది, బండి నారాయణస్వామిగారి 'శప్తభూమి' నవల. పద్దెనిమిదవ శతాబ్దపు రాయలసీమ చరిత్రనూ ప్రజల సుఖదుఃఖాలనూ కళ్ళకు కట్టినట్టు చూపించిన నవల అది. నవల చివరిలో కథానాయకుడు బిల్లే ఎల్లప్ప చేసే ప్రాణత్యాగాన్ని పాఠకులు అంత సులభంగా మర్చిపోలేరు. ఈ నవలను పాఠకులు కూడా ఎంతో ఆదరించారు. మళ్ళీ అదే రచయిత నుంచి చరిత్రలో మరికొంత వెనక్కి వెళ్ళి రాసిన నవల 'కడపటి యుద్ధం'. విజయనగర సామ్రాజ్య పతనానికి కారణమైన 'కడపటి యుద్ధం', చరిత్రలో 'తళ్ళికోట యుద్ధం'గా, 'రక్కసి తంగడి యుద్ధం'గా పేర్కొన్న యుద్ధం. యుద్ధానికి ముందు విజయనగర పట్టణం లోపల, ఆ కాలపు అంతఃపురాల నేపథ్యంగానే కాక, పంచమవాడలు, వేశ్యావాటికలు, వర్తకబజారులు, రాజులు, బంటులు, బానిసలు సానులు, వ్యాపారులు ప్రధాన పాత్రలుగా ఎంతో ఆసక్తికరంగా ఆరువందల పేజీల నిడివితో రచయిత మనల్ని చెయ్యి పట్టుకొని తనవెంట ఆ కాలానికి తీసుకుపోతారు. ఇలాంటివే తెలుగులో మరికొన్ని రచనలను ఉదహరించుకోవచ్చు. పండరంగని అద్దంకి శాసనం ఆధారంగా కరణం బాలసుబ్రమణ్యం పిళ్ళె రాసిన 'బోయకొట్టములు పండ్రెండు' మంచి చారిత్రక నవల. చాళుక్యుల, పల్లవుల రాజకీయాల మధ్య ఒక చిన్న రాజ్యం ఎలా నలిగిపోయింది, అసలు ఒక రాజ్యం ఎలా పుడుతుంది, దాని నిర్మాణం ఎలా జరుగుతుంది, అభివృద్ధి ఎలా జరుగుతుంది, అలాగే ఎలా పతనం అవుతుందనే అంశాలను ఈ నవలలో రచయిత ఎంతో నేర్పుతో వివరిస్తారు. చారిత్రక కథల సంకలనాలు తెలుగులో అరుదు. ప్రస్తుత కాలంలో తెలుగులో చారిత్రక కాల్పనిక రచనకి ఎంతో కృషి చేస్తున్న రచయిత సాయి పాపినేని. ఆయన రాసిన 'ఆంధ్రపథం' తెలుగువారి అందరి ఇళ్లలోనూ ఉండదగ్గ పుస్తకం. నేటి తరం యువతకి అసలు ఒక జాతిగా తెలుగువారి మూలాలను బృహత్శిలాయుగం (ఎవస్త్రుశ్రీఉష్ట్రఅఎ జూవతీఅశీస) నుంచి 1953లో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేవరకూ రకరకాల కాలాలలో, దాదాపుగా ప్రాంతానికి ఒక కథ చొప్పున రాసిన అద్భుతమైన రచన ఇది.

ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, ఏది ఉత్తమ చారిత్రక నవల?

చాలామంది 'హిస్టారికల్? ఫిక్షన్?' అనే దానిని విరోధాబాస (జూఖతీఖసశీఇ) అంటారు. అంటే, చరిత్రే ఓ కల్పన, మళ్ళీ చరిత్ర ఆధారిత కాల్పనిక నవలా? అని. "=వ ఎశీఅర్‌తీబష్‌ఉఅస్త్ర్‌ష్ట్రవ జూఖర్ ఎఉష్ట్ర్‌ష్ట్రవ ంఎఉవత్‌ఉటఅఎ ఎవ్‌ష్ట్రశీసం" అనేది చరిత్ర అనేదానికి అకడమిక్ స్కాలర్స్ ఇచ్చే నిర్వచనం. ఉత్తమ చారిత్రక నవల అనే దానికి నిదర్శనంగా నాకు అనిపించింది ఏంటంటే-- గతకాలపు వైభవాన్ని, గతచరిత్రను పాఠకులకి తెలియజేయడంతో పాటూ, మొత్తం మానవ సమాజంగా ఎన్ని అవాంతరాలను దాటుకొని నేడు మనం ఈ స్థితికి చేరుకున్నాం అని తెలియజేసేది. తనకు తెలియని కాలంలో తనకు సంబంధం లేని మనుషుల మధ్య జరిగిన కథగా కాకుండా, కాలం ఏదైనా జరుగుతున్నది తన కథగానే పాఠకుడు భావించాలి. కథలో తనని తాను చూసుకోగలగాలి. ఎందుకంటే మనుషులు అందరినీ సమానం చేసేవి ఎమోషన్స్, అవి ప్రాంతాలకు కాలాలకు అతీతం. అయితే చారిత్రక నవలా రచన అనేది అంత సులువైన పని కాదు. నిశిత చరిత్ర పరిశోధనతో పాటూ అద్భుతమైన కాల్పనిక శక్తి కూడా ఉండాలి. ప్రస్తుతం తెలుగులో చరిత్ర ఆధారంగా వస్తున్న రచనలు చాలా తక్కువ.

# మోదీ తలపాగా.. ఉర్సులా డ్రెస్:

మొదటి పేజీ తరువాయి

ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ (×అఎఖు-జుఖ) మధ్య స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

## తెలంగాణ లోక్‌భవన్‌లో ఎట్‌హోం.. ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. నేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీజే ఏకే సింగ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్‌ను జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు.

## రిపబ్లిక్ డేలో 'సిందూర్' స్పెషల్.. సైనిక సత్తాను చాటిన పరేడ్

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలు మన సైనిక బలగాల సత్తాను చాటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన ఈ వేడుకల పరేడ్‌లో 'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి 'బ్యాటిల్ అరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతు (=వజూబఎశ్రీఅఎ ఖఎ ్రఖతీఖఎవ)లో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. 'ఆపరేషన్ సిందూర్ ' థీమ్‌తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్- లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్‌స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం కనువిందు చేసింది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్లు, నాగ్ క్షిపణి వ్యవస్థలు, ధనుష్ తుపాకులు, డ్రోన్లను ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో వినియోగించిన ఎస్-400 క్షిపణి వ్యవస్థ ఆకట్టుకుంది. మరోవైపు, గగనతలంలో యుద్ధ విమానాలు వివిధ ఆకృతుల్ని ఏర్పరిచాయి. ధ్రువ్ చాపర్ 'సిందూర్' జెండాతో కనిపించింది.

# నిర్మలమ్మ పద్దు.. లెక్కలేసింది వీళ్లే..!

మొదటి పేజీ తరువాయి

**అనురాధ ఠాకూర్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి:**

బడ్జెట్ రూపకల్పనలో ప్రధాన అధికారి ఈమెనే. 2026-27 సంవత్సరానికి వనరుల కేటాయింపుతో స్థూల-ఆర్థిక ఫ్రేమ్‌వర్క్‌ను ఈమే నిర్ణయిస్తారు. బడ్జెట్ డాక్యుమెంట్లను సిద్ధం చేసే బడ్జెట్ డివిజన్‌కు నాయకత్వం వహిస్తారు. ఆర్థికశాఖ అధికారిగా అనురాధకు ఇదే తొలి బడ్జెట్. 1994 హిమాచల్ కేడర్ ఐఏఎస్ అధికారిణి అయిన అనురాధ.. గతేడాది జులైలో ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా బాధ్యతలు అందుకున్నారు. ఈ పదవి చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ ఈమే కావడం విశేషం.

**అరవింద్ శ్రీవాత్సవ, రెవెన్యూ కార్యదర్శి:**

బడ్జెట్ ప్రసంగంలోని పార్ట్-బిలో ఉండే పన్ను ప్రతిపాదనలను రూపొందించేది ఈయనే. ఆదాయ పన్ను, కార్పొరేట్ ట్యాక్స్ వంటి ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ, కస్టమ్స్ వంటి పరోక్ష పన్నుల లెక్కలన్నీ ఈయన బృందమే పర్యవేక్షిస్తుంది. రెవెన్యూ కార్యదర్శిగా అరవింద్‌కు ఇదే తొలి బడ్జెట్ అయినప్పటికీ.. ఆర్థిక మంత్రిత్వ శాఖలో పనిచేసిన అనుభవం ఉంది. గతంలో ఆయన బడ్జెట్ డివిజన్‌కు జాయింట్ సెక్రటరీగా వ్యవహరించారు. ఈసారి ఆర్థిక పద్దులో కస్టమ్స్ సుంకాలు, టీడీఎస్ హేతుబద్ధీకరణ వంటివి ఉండొచ్చన్న అంచనాలున్నాయి.

కేంద్ర బడ్జెట్‌లో.. రక్షణ రంగ కేటాయింపులపై భారీ అంచనాలు!

**ఉమ్లున్‌మంగ్ వ్యూల్నామ్, ఎక్స్‌పెండిచర్ సెక్రెటరీ:**

కేంద్ర ప్రభుత్వ పర్స్‌కు ఈయనే గార్డియన్. ప్రభుత్వ వ్యయాలు, రాయితీ హేతుబద్ధీకరణ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను పర్యవేక్షిస్తారు. ద్రవ్య లోటును పరిమితం చేయడంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరానికి మార్గనిర్దేశనం చేయడం వంటివి ఉమ్లున్‌మంగ్ బృందం చూస్తుంది.

## హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

హైదరాబాద్: రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొన్నారు. భద్రతా బలగాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. "ప్రజా ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్-2047ను ఆవిష్కరించింది. హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా దీన్ని రూపొందించింది. ఈ డాక్యుమెంట్ సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంది. రాష్ట్రాన్ని మూడు ఎకానమీ జోన్లుగా ప్రభుత్వం విభజించింది. మూడు కీలక రంగాల కోసం దీన్ని ఏర్పాటుచేస్తోంది. ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించాం. రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గతేడాది నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కింది. 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. సన్న వడ్లపై క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నాం. ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780 కోట్లు చెల్లించాం. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ.. దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. భూ వివాదాలు పరిష్కరించేలా భూభారతి చట్టం తీసుకొచ్చాం. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాల భర్తీని పూర్తి చేశాం. ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు కల్పించింది" అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకులు

మొదటి పేజీ తరువాయి

ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి



అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్ట్‌లు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ? ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్య్ర శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనకు పది సూత్రాలు.. పేదరికం లేని సమాజం, యువగళం, జనాభా నిర్వహణ - మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, అగ్రి టెక్, మౌలిక సదుపాయాలు, ఇంధనం, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛాంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను జస్టిస్ అబ్దుల్ వివరించారు. ఈ పది మార్గదర్శక సూత్రాల ఆధారంగా సాధించిన పురోగతిని, రాష్ట్ర దిశను, గమ్యాన్ని నిర్వచిస్తున్న విజయాలను ప్రజల ముందుంచడం గర్వకారణమని గవర్నర్ అభివర్ణించారు.

అతి త్వరలోనే భారతదేశంలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతి క్వాంటం వ్యాలీలో ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణల అగ్రగామి కేంద్రంగా నిలబెడుతున్నామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కృత్రిమ మేధ , బ్లాక్ చెయిన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, పాలనలో పారదర్శకతను సామర్థ్యాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. సర్టిఫికెట్లు పొందడం, సంక్షేమ పథకాల స్థితిని తెలుసుకోవడం, ఫిర్యాదులు నమోదు చేయటం తదితర అంశాలు ఇప్పుడు క్షణాల్లో సాధ్యమవుతున్నాయన్నారు. ఇప్పుడు పాలన ఒక మెసేజ్ దూరంలోనే ఉందని చమత్కరించారు. భారతదేశంలోనే డ్రోన్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని చెప్పారు. కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు.. ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఘనతంత్రం...

**– రెపరెపలాడిన మువ్వన్నెల జెండా :**
**– అనిల్ కుమార్ యాదవ్**




గణతంత్ర దినోత్సవం 77 వసంతాల వేడుకల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో యువజన కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి మహిళా సంఘాలు , మసీద్ బండ, గోపి నగర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేసి, వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. నేతృత్వంలో వివిధ ప్రాంతాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అమరుల త్యాగమే దేశానికి స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్రం వచ్చిందన్నారు . నాటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్, ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలోని భారత ప్రభుత్వం దేశ ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని అందించిడంతో వాక్కు హక్కును కల్పించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్, లింగంపల్లి, మియాపూర్, గంగారాం, డిఎల్ఎఫ్ గచ్చిబౌలి ఆటో యూనియన్ అధ్యక్షులు, సభ్యులు, యువజన, విద్యార్థి, కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

**– మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**




**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని వడ్డెర బస్తీ లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండావిష్కరణ చేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా . ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, దారుగుపల్లి నరేష్, పెద్దగోని రమేష్ గౌడ్,అంజమ్మ,అశోక్ యాదవ్, శామ్లెట్ శ్రీనివాస్,నరేష్ సింగ్,శంకర్ యాదవ్, ప్రభాకర్,పరమేష్, యాదయ్య,బాలమణి, సుగుణ, ఖాదర్ ఖాన్, మక్ బూల్,తాహెర్, బురాన్, అజీజ్, అజయ్ గౌడ్,వినోద్, మాణితేజ గౌడ్, అజయ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఉద్రిక్తత: ఎస్ఐని ఢీకొట్టిన కారు



రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుగుతున్నప్పుడు సంచలన ఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ నడిపిన కారు సుమారు 100 కి.మీ. వేగంతో దూసుకొచ్చి, తనిఖీలు నిర్వహిస్తున్న సబ్–ఇన్ స్పెక్టర్ (SI) మధును ఢీకొట్టింది.ఎస్ఐ మధు కారును ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా ఆయనపైకి దూసుకెళ్లాడు. ఆ ప్రమాదకర స్థితిలో ఎస్ఐ కారు బోనెట్‌పై పడిపోగా, నిందితుడు కారును ఆపకుండా అలాగే సుమారు 400 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లాడు.కారు వేగం తగ్గిన వెంటనే ఎస్ఐ మధు చాకచక్యంగా కిందకు దూకి స్వల్ప గాయాలతో ప్రాణాలను కాపాడుకున్నారు. తోటి పోలీసులు వెంటనే స్పందించి ఆయనను సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.
పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కారు నంబర్‌ను గుర్తించి, ఇబ్రహీంపట్నం సమీపంలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.
ప్రాథమిక విచారణలో, నిందితులు మద్యం మత్తులో ఎస్ఐపై హత్యాయత్నం చేసినట్టు తేలింది. వారిపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలతో పాటు హత్యాయత్నం వంటి కఠిన కేసులు నమోదు చేశారు.

# క్రీడల్లో పాల్గొన్న విజేతలకి బహుమతులు

**భారతీయ వెలుగు కొండాపూర్ ప్రతినిధి.**



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ శిల్ప వ్యాల్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు గెలుపొందిన విజేతలకి అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధార్థ రెడ్డి, కార్యదర్శి భవాని, ఉమా మహేష్, రామ్మూర్తి ,శివ, సతీష్, లు బహుమతులను అందజేశారు. క్రీడలను నిర్వహించిన నిర్వాహకులు సైదులు, రామకృష్ణ అనిల్, ప్రవీణ్, ప్రేమ్ నగర్ బి బ్లాక్ సభ్యులు యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# కృషినగర్ బి బ్లాక్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**భారతీయ వెలుగు శేరి లింగంపల్లి ప్రతినిధి**
కృషినగర్ బి బ్లాక్ మ్యూచువల్ హేడేడ్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం77 వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించరు. జాతీయ జెండాను మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆవిష్కరించారు, బి బ్లాక్ అధ్యక్షులు గున్నాల అనిల్ రెడ్డి భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. స్థానిక నాయకులు గంగాధర్ రావు, అన్వర్ షరీఫ్, కృషినగర్ బి బ్లాక్ మ్యూచువల్ హెడేడ్ కో–ఆపరేటివ్ సొసైటీ సలహాదారులు వెంకట్ రాములు, మహేష్, కోశాధికారి శరత్ కుమార్, ఉపాధ్యక్షులు గోపాల్, ఆదినారాయణ, ఉదయ్, , వికాస్, సురేష్ రెడ్డి, సంతోష్, జాయింట్ సెక్రెటరీలు లోటస్ శ్రీనివాస్, కిరణ్, పని కుమార్, డాక్టర్ వంశీ, రాము, హరి, హరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం..

**– దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా**
**– టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్**

**భారతీయ వెలుగు శేరి లింగంపల్లి ప్రతినిధి**
మియాపూర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్ ,కార్యక్రమానికి నేతృత్వం వహించిన యలమంచి ఉదయ్ కిరణ్
దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మియాపూర్‌లో మెయిన్ రోడ్ హేమ దుర్గా టెంపుల్ దగ్గర అదేవిధంగా రాఘవేంద్ర హోటల్ సమీపంలో 77వ గణతంత్ర దినోత్సవ



వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలు జాతీయ సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమగ్రతను ప్రతిబింబించాయి.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్?ఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఐక్యత, నిజాయితీ, దేశసేవ విలువలను కాపాడుతూ రాజ్యాంగ ఆత్మను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమానికి యాదగిరి గౌడ్, గిరి, గౌస్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, అశోక్ గౌడ్, విజయ్, మన్నెపల్లి నరేందర్, ప్రభాకర్, శంకర్, సుబ్బ రాయుడు, గోపినాథ్, వేణు, వీరభద్ర రావు, రాజు, నవీన్, గురువులు, వాసు, ప్రసాద్, నాని, రత్నాచారి, వంశీ, ప్రవీణ్, రాజేశ్, వినోద్, వినయ్, నాగ సాయి, రమేష్, గోపీ, వివేక్, సాయి, గోపాల్, సుభాష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు, మహిళ కాంగ్రెస్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, విద్యార్థులు, యువ నాయకులు, జీహెచ్ఎంసీ కార్మికులు పాల్గొన్నారు.
ఈ వేడుకలు గణతంత్ర ఆత్మను చాటడమే కాకుండా, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి పట్ల సమాజం యొక్క అంకితభావాన్ని మరింత బలపరిచాయి.

# కర్రెగుట్టపై తొలిసారి గణతంత్ర వేడుకలు

**– నక్సల్స్ కంచుకోటగా భావించే ఛత్తీస్?గఢ్‌లో**
**– భద్రతా బలగాలు కర్రెగుట్టపై గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.**
**– స్వాతంత్ర్యం అనంతరం.. తొలిసారి జాతీయ పతాకావిష్కరించారు.**




**భారతీయ వెలుగు ఛత్తీస్ గఢ్, జనవరి 26:**
కర్రెగుట్టపై తొలిసారి గణతంత్ర వేడుకలు భద్రతా బలగాలు దక్షిణ బస్తర్ ప్రాంతంలో నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాల్లో 77వ గణతంత్ర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వాతంత్ర్యం అనంతరం.. తొలిసారిగా బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్ట కొండలపై జాతీయ పతాకావిష్కరణ జరిగింది. ఈ కొండలను నక్సలైట్లు తమ కంచుకోటగా భావించడంతో.. అక్కడ ఇప్పటివరకు ఎలాంటి జాతీయ వేడుకలు జరగలేదు. కానీ ఇటీవలి కాలంలో ఆపరేషన్ కగార్ ద్వారా భద్రతా బలగాలు ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.
దీంతో ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. కర్రెగుట్ట కొండలపై తొలిసారి జెండావిష్కరణ జరిగింది. తాడ్‌పాల క్యాంపు సిఆర్పిఎఫ్ 196వ బెటాలియన్, కోబ్రా 204వ బెటాలియన్ జవాన్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కర్రెగుట్ట కొండపై జవాన్లు గర్వంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి గీతాలను ఆలపించారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. తెలంగాణ – ఛత్తీస్?గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలను మావోయిస్టులు కంచుకోటగా భావించారు. దీంతో ఆ ప్రాంతంలో మావోయిస్టులను పట్టుకునేందుకు గత ఏడాది(2025) భద్రతా బలగాలు ఆపరేషన్ కగార్ చేపట్టాయి. దాదాపు 20 వేల మంది భద్రతా బలగాలు ఈ కొండలను చుట్టుముట్టాయి. హెలికాప్టర్లు, డ్రోన్లు, శాటిలైట్ చిత్రాలు ఉపయోగించి దట్టమైన అడవుల్లో జల్లెడ పట్టారు. ఆపరేషన్‌లో భాగంగా భారీ ఎన్‌కౌంటర్లు జరగ్గా.. సుమారు 31 మంది మావోయిస్టులు మృతి చెందారు.
అయితే ఈ ఆపరేషన్‌ను ఆపాలంటూ కేంద్రానికి మావోయిస్టులు పలుమార్లు లేఖలు రాసినప్పటికీ కాల్పులు కొనసాగాయి. చివరకు గతేడాది మే నెలలో కర్రెగుట్టలో ఆపరేషన్ ముగిసినట్లు ప్రకటించిన భద్రతా బలగాలు.. ఆ కొండపై జాతీయ పతాకాన్ని రెపరెపలాడించాయి

# రాజ్యాంగానికి తూట్లు.. ప్రజాస్వామ్యానికి వెన్నుపోట్లు!

**– ఫిరాయింపుదారులకు జాతీయ జెండా ముట్టుకునే అర్హత లేదు**
**– దమ్మuంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రండి: బీఆర్ఎస్ నేతల సవాల్**
**– అంబేద్కర్ సాక్షిగా శేరిలింగంపల్లి లో వినూతన నిరసన**

**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి,**
రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తూ.. అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పార్టీలు మారిన ప్రజాప్రతినిధులకు గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేసే నైతిక హక్కు లేదు. కన్నతల్లి లాంటి పార్టీని, నమ్మిన ప్రజలను మోసం చేసిన ద్రోహులు వారని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శేరిలింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్?. అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి వినూత్న నిరసన చేపట్టాయి. అంబేద్కర్ విగ్రహానికి వారు వినతి పత్రాన్ని సమర్పించారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేసి, నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఫిరాయింపుల పర్వంపై నిప్పులు చెరి.
అంబేద్కర్ మళ్లీ పుట్టాల్సిన పరిస్థితులు ఏర్పడినవి....
ఈ సందర్భంగా మాజీ కనీస వేతనాల బోర్డు చైర్మన్ సామ



వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డిలు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, పదవికి రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధం, సిగ్గుచేటు. నేటి నాయకుల తీరు చూస్తుంటే.. వీరి భరతం పట్టడానికి అంబేద్కర్ మళ్లీ పుట్టి రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.
బీ ఫాం ఇచ్చిన పార్టీని వంచించి..
ఎవరు బీ–ఫాం ఇస్తే గెలిచారో, ఏ గుర్తు చూసి ప్రజలు ఓట్లు వేశారో.. ఆ పార్టీని, ప్రజలను నట్టేట ముంచడం హేయమైన చర్య. దైవసాక్షిగా చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించిన వీరు ప్రజాస్వామ్య వాదులా లేక పదవీ వ్యామోహంతో కక్కుర్తి పడేవారాని ఘాటుగా ప్రశ్నించారు. ఫిరాయింపులను అరికట్టేలా, పార్టీ మారిన వారిని శాశ్వతంగా అనర్హులుగా ప్రకటించేలా రాజ్యాంగ సవరణ జరగాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం



అంబేద్కర్ సాక్షిగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.
భారీగా తరలివచ్చిన ఉద్యమకారులు
నిరసన కార్యక్రమంలో ప్లకార్డులు చేబూని నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ శర్మ, పర్నంది శ్రీకాంత్, గంగారాం సంగారెడ్డి, మిద్దెల మల్లరెడ్డి, తిరుమలేష్, బాబు మల్లేష్, శేఖర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, కిరణ్ యాదవ్, కార్తిక్ రాయల, అడ్వకేట్ శ్రీకాంత్ యాదవ్, ప్రకాష్, పొట్ట నరేందర్ యాదవ్, రాజు, ఎండీ సలీం, అనిల్ రెడ్డి, తౌటి సంతోష్ రెడ్డి, వంశీ, ఎండీ గౌస్, వర లక్ష్మీ, జామీర్, అనంత రెడ్డి, కృష్ణ గౌడ్, శోభ, బాబ్జ్యా, జే వీన్ రావు, నగేష్ రెడ్డి, గిరి, ఇబ్రహీం, సునీత, శభనా, దివ్య రెడ్డి, రాజీ, ఫయస్, శ్రీను సహా సుమారు 200 మందికి పైగా కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.

# కూకట్ పల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**– రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత...**
**టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో దేశభక్తి వాతావరణం నెలకొంది. కైతలపూర్, బాలాజీనగర్, గాయత్రినగర్, బాలానగర్, ప్రకాష్ నగర్ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీరంగం



మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలు, కృషితో ఏర్పడిన రాజ్యాంగాన్ని పరిరక్షించడం మన అందరి కర్తవ్యం అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు కల్పించి సాధికారతను అందించింది అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ బలమైందని, అన్ని వర్గాల హక్కులను దృష్టిలో ఉంచుకుని సామాజిక న్యాయం సాధించాలనే దృక్పథంతో డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన పేర్కొన్నారు. గణతంత్ర స్ఫూర్తిని గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణరాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, గణేష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పన్నాల రాజశేఖర్ రెడ్డి తదితరులతో పాటు బాలయ్య, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్, హేమంత్, సృంజిత్ గౌడ్, అరుణ్ గౌడ్, బాలాజీ మనోహర్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, మాట్టే ప్రసన్న కుమార్, మహేందర్, రాము గౌడ్, మధు మోహన్, శ్రీకాంత్ ముదిరాజ్, జహంగీర్, సుంకన్న, విట్టల్ రెడ్డి, కనకయ్య, జమీల్, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**భారతీయ తెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీబండి రమేష్ ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు, అల్లూరి సీతారామరాజు, పార్టీనేత పి.జనార్ధన్ రెడ్డి విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా బండి



రమేష్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర పోరాటయోధుల త్యాగమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రిపబ్లిక్ దేశంగా భారత్ వెలుగొందటం మనందరికీ గర్వకారణమన్నారు. పార్టీ నాయకులతో పెద్ద ఎత్తున జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ల జీవో సవరణ అభినందనీయం

**-సవరణ సమూలంగా జరగలేదు**
**-నియోజకవర్గ స్థాయి, కేబుల్ చానెల్ రిపోర్టర్లకు మొండిచేయి**
**-టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య**



**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 26:** రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో తప్పుల తడకతో జారీ చేసిన మీడియా అక్రెడిటేషన్ల జీవోను 252 ఎట్టకేలకు సవరించడం అభినందనీయమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పేర్కొన్నారు.అయితే ఈ జీవో సవరణ సమూలంగా జరగలేదని,కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని ఆయన అన్నారు. జీవో 252 జారీ చేసిన వెంటనే ఇది పూర్తిగా తప్పుల తడకగా, జర్నలిస్టులకు నష్టం కలిగే విధంగా ఉందంటూ తాము జీవో విడుదలైన రోజే స్పందించి వ్యతిరేకించామని, ఈ జీవోను వెంటనే సవరించాలని డిమాండ్ చేశామని ఆయన తెలిపారు. ఆ తర్వాత జర్నలిస్టు సంఘాల జేఏసీతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి రాష్ట్ర సమాచార శాఖ మంత్రికి, కమీషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, జీవో 252 ను సవరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని కూడా ప్రభుత్వానికి హెచ్చరిక చేశామని తెలిపారు. ఎట్టకేలకు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నెల 10న జర్నలిస్టు సంఘాలతో సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేశారని, ఈ సమావేశానికి టీడబ్ల్యూజేఎఫ్ సంఘం నుంచి తాను హాజరయ్యానని, ఆ సమావేశంలో తాము పెట్టిన డిమాండ్లలో కేవలం రెండు, మూడు అంశాలను మాత్రమే ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని జీవో 252 ను సవరించడం జరిగిందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే ఇవ్వాలన్న డిమాండ్ కు అంగీకరించి సవరణ జీవో జారీ చేశారని, అదే విధంగా మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు అక్రెడిటేషన్ కార్డులిస్తామని పేర్కొనడంతో పాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని సవరణ జీవోలో ప్రకటించడం అభినందనీయమని, ఈ సవరణ విషయంలో తమ సంఘం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తుందని మామిడి సోమయ్య తెలిపారు. అయితే ప్రస్తుతం సవరించిన జీవో ప్రకారం గతంలో వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు వస్తాయనే నమ్మకం కూడా లేదని, కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి పాత జీవో 239 ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యను తగ్గించకుండా చూడాలని టీడబ్ల్యూజేఎఫ్ కోరుతుందని అన్నారు.

కేబుల్ చానళ్ళు,నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మొండి చేయి అక్రెడిటేషన్ల జీవో 252 సవరణలో జర్నలిస్టులకు పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదని, కేబుల్ చానళ్ళకు, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి మొండి చెయ్యి చూపించడం జరిగిందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐ అండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి కార్డులు ఇచ్చేవారని, ఇప్పుడు కనీసం అదే పద్ధతిలో ఇవ్వాలన్న విషయాన్ని తాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవో లో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. అదే విధంగా నియోజకవర్గ స్థాయి అక్రెడిటేషన్లు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. తాను మా యూనియన్ పరంగా తమ అభిప్రాయాన్ని గట్టిగా చెప్పినప్పటికీ కేబుల్ చానల్ రిపోర్టర్లకు, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు ఇచ్చే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని మామిడి సోమయ్య తెలిపారు.

## హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు..





**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి 26** ఈ కార్యక్రమంలో హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ శ్రీమతి పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి .. పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి,దేశ స్వాతంత్ర్య సమరయోధులు మరియు రాజ్యాంగ నిర్మాతలకు ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం,న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.హుగ్గేల్లీ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి.రాజు,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఉప సర్పంచ్ మహిపాల్,వార్డు సభ్యులు శోభరాణి,నరేష్,రాసమ్మ, రూత్,సునీత,సీనియర్ నాయకులు రాములు,వెంకట్ రెడ్డి,సతీష్,నర్సింహులు,ఇసామోద్దీన్,అశోక్,సిద్దారెడ్డి,ముస్తఫా, యాదప్ప,నిర్మలమ్మ మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో కళాశాల టాపర్స్ కి నగదు పారితోషకం అందజేత...




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రు. 5000/- చొప్పున పారితోషకాన్ని అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు తరపున ఒక్కో విద్యార్థికి పారితోషకం చెక్కులను అందజేశారు. కూకట్ పల్లి ప్రభుత్వ కళాశాలలో 2020- 25 ఎకడమిక్ ఇయర్
బ్యాచికి చెందిన బిఎస్సి విభాగంలో అస్మా బేగం, బిఏ విభాగంలో కే. దివ్య, ఇంగ్లీష్ విభాగంలో బొమ్మిడి హరిప్రియ, తెలుగు విభాగంలో జై మోహన్ బాబు, హిందీ సబ్జెక్టులో టాపర్ గా మార్కులు సాధించిన ఎండి అఫ్జల్ అన్సారీ లకు చెక్కులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందన అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు మాట్లాడుతూ సమాజంలో ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ప్రతి ఏడాది ఇచ్చే విధంగా ఐదు విభాగాలలో ఒక్కొక్కరికి రు. 5000/- చొప్పున పారితోషకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

## బీజేపీ జిల్లా కమిటీ కార్యాలయం లో ఘనతంత్ర వేడుకలు



**భారతీయ వెలుగు: వికారాబాద్,జిల్లా ప్రతినిధి, జనవరి:26,** 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వికారాబాద్ శాఖ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేసి భరతమాతకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పులు రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్, ప్రధాన కార్యదర్శి మాధవి, కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, ఆఫీస్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకరాచారి, ఆర్ఎంపి రాములు గారు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రెండవ సారి ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఎస్ఐ జిలాని



**ఆత్మకూరు జనవరి 26 ( వార్త ): ఆత్మకూరు ఎస్ఐ జిలాని గారు** విధి నిర్వహణలో ఆత్మకూరు ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు ఎపటికప్పుడు పరిష్కరిస్తారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల గారి చేతులమీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో ఉద్యోగరీత్యా పనిచేస్తూ వరుసగా రెండవసారి అవార్డు అందుకోవడం ఈ ప్రాంత ప్రజలకు లభించిన గౌరవంగా భావిస్తూ మీరు మరింతగా అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరుకుంటున్నారు.

## రాణి పార్క్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 26:** రాణి పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోఠి, బ్యాంక్ స్ట్రీట్ లోని రాణి పార్క్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, ఐక్యత మరియు రాజ్యాంగం పట్ల గౌరవానికి ప్రతీకగా జాతీయ జెండాను ఆవిష్కరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది.సామాజిక కార్యకర్త ఓంప్రకాష్ తో పాటు బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ రావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఓంప్రకాష్ మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యత యొక్క ప్రాముఖ్యతను మరియు దేశ ఐక్యత, సమగ్రతను కాపాడవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నివాసితులు చురుకుగా పాల్గొన్నారు. కృష్ణ, శ్రీనివాస్, శ్రీరాములు, విజయ్, భాస్కర్ రెడ్డి, ప్రసాద్, లక్ష్మణ్, కిరణ్, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం ఘనంగా గణతంత్ర వేడుకలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కూకట్ పల్లి కెపిహెచ్ బి కాలోని 5వ ఫేస్ తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ విచ్చేసి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనసైనికులు, వీర మహిళల సమక్షం లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పారిశుద్ధి కార్మికులను శాలువాతో సత్కరించి గౌరవించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, మచ్చ సుధాకర్, శిరీష,వివిధ నియోజకవర్గా నాయకులు, జనసైనికులు, విరమహిళలు పాల్గొన్నారు.

## భారతజాతి మనుగడకు దేశభక్తి: నల్లమిల్లి మనోజ్ రెడ్డి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):** భారతదేశ పౌరులంతా రాజ్యాంగాన్ని గౌరవించాలని, భారత జాతి మనుగడకు దేశభక్తి అవసరమని టిడిపి అనపర్తి నియోజకవర్గ యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనపర్తి మండలం రామవరం నల్లమిల్లి మూలారెడ్డి జడ్పీ హైస్కూల్, పంచాయతీ కార్యాలయం, శ్రీ నల్లమిల్లి సత్యవతి మూలారెడ్డి పంచాయతీ భవనం ఆవరణలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలో నల్లమిల్లి మనోజ్ రెడ్డి పాల్గొన్నారు. నల్లమిల్లి మూలారెడ్డి జడ్పీ హైస్కూల్లో డ్రాయింగ్ పోటీలో విజేతలకు మనోజ్ రెడ్డి పతకాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,కూటమి నేతలు, అధికారులు,సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాహనదారులకు రక్షణ కోసం హెల్మెట్: మనోజ్ రెడ్డి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** ద్విచక్ర వాహనదారులకు రక్షణ కవచం హెల్మెట్ అని యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రం “అనపర్తి” సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ సుమంత్ ఆధ్వర్యంలో సిబ్బందికి నల్లమిల్లి మనోజ్ రెడ్డి హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సుమంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిబిఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాల లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ బి రత్నారెడ్డి, గొలుగూరి జగన్నాథరెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారతదేశంలో గల పౌరుల హక్కులు, విధులు, బాధ్యతలు, ప్రభుత్వ పాలన వ్యవస్థ వంటి అంశాలపై రాజ్యాంగంలో రూపొందించబడిందని భారతదేశ పౌరులంతా రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డివిఆర్ఏ పాపిరెడ్డి, కె హరినాథ రెడ్డి, డాక్టర్ ఎస్ వి వి సత్యనారాయణ రెడ్డి, మల్లిడి ఉమా వెంకటరెడ్డి, జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ పి ఆర్ ఎల్ స్వామి, డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి, రామారావు, భువనేశ్వరి, కామాక్షి,శ్రీ వెంకటరెడ్డి, జిబిఆర్ విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాచరమ్మ తల్లి ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే “సత్తి”



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** శ్రీ మాచరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.అనపర్తి సావారం శ్రీ మాచరమ్మ జాతర మహోత్సవానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డికి స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు వాసంశెట్టి కోటేశ్వరరావు, కాదా దుర్గారావు, చుట్టూరి వెంకటేష్, జాగరపు అచ్చియ్య, పితాని శ్రీనివాస్, కాదా లోవరాజు, కాదా శ్రీను, పితాని ధనరాజు, వాసంశెట్టి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## వాహనాలపై అలాంటి స్టిక్కర్లు వేస్తే..




వాహనాలపై పోలీస్, ప్రెస్, అడ్వకేట్ వంటి వివిధ హోదాల స్టిక్కర్ల వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. అనధికారికంగా ప్రభుత్వ చిహ్నాలు, జెండాలు, వృత్తి పేర్లు వాడితే చర్యలు తప్పవని I&PR స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఆదేశాలు జారీ చేశారు. నంబర్ ప్లేట్లపై ఎలాంటి రాతలు ఉండకూడదని హెచ్చరించారు. అక్రెడిటేషన్ ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై PRESS అనే పదాన్ని ఉపయోగించాలన్నారు.

# జిల్లా అభివృద్ధికి అందరు భాగస్వాములు కావాలి

## – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్







**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:26,**
భారత గణతంత్ర 77.వ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ జెండాను ఎగురవేశారు.
అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా లు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశము ను నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారిధ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయము సమాన అవకాశాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆడపడుచులు ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 5 కోట్ల 15 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించు కున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు 849 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. రైతు బీమా ద్వారా మరణించిన రైతుల కు 5 లక్షల చొప్పున 367 కోట్ల రూపాయలను నామిని ఖాతాల్లో జమ్మ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలు 2,65,269 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 12,863 గృహాలు నిర్మించుకోవ డానికి ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద జిల్లాలో 19,888 కుటుంబాలకు 12 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గృహ జ్యోతి కింద 1,42,932 కుటుంబాలకు 70 కోట్ల 44 లక్షల సబ్సిడీని ప్రభుత్వ అందజేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 1,19,735 మంది లబ్ధి చేకూరుతుందని ఇప్పటికీ ప్రభుత్వం 10.40 కోట్ల రూపాయల సబ్సిడీ అందించిందని నేను తెలిపారు. జిల్లాలో నూతనంగా 43,589 కొత్త రేషన్ కార్డు జారీ చేసి 1,62,000 యూనిట్లకు అదనపుడేసిన మంజూరు చేయడం జరిగిందని,2,84,607 ఆహార భద్రత కార్డులలో 97,09,656 యూనిట్ల గాను ప్రతి మాసము 5,826 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వానాకాలంలో 16,865 రైతుల నుండి 87,734 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించి 209 కోట్ల రూపాయలను రైతులు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ నాటికి 16 కోట్ల 25 లక్షలు మార్కెట్ ఫీజు లక్ష్యము నిర్ణయించగా 82,656 లక్షలు మార్కెట్ ఫీజును సాధించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా 47,447 మంది రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసి కనీసం మద్దతు ధరను ఆయన అన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ పథకంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఆన్ లైన్ ద్వారా క్రయవిక్రయాలు చేయడాని కి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి 2,500 ఎకరాల్లో లక్ష్యానికి గాను ఇప్పటివరకు 453 మంది రైతులు 1356 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 91 లక్షల 38 వీళ్ళ ఖర్చుతో 100% సబ్సిడీతో 1 కోటి 8 లక్షల చేప పిల్లలను 617 చెరువులో వదలడం జరిగింది అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా జిల్లాలో 1062 పాఠశాలలకు గాను 924 పాఠశాల లో 18 కోట్ల 80 లక్షల వ్యయంతో పనులు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 93,151 విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాల తో పాటు రెండు జతల ఏక రూప దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి శాఖ ద్వారా 7,39,840 రూపాయలతో 13 బోర్డు డ్రిల్లింగ్ చేయించి బోరు బావులకు కరెంటు పంపుసెట్లను ఉచితంగా అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మైనార్టీ అభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు, ఈద్గా, స్మశాన వాటిక లకు ప్రహరీ గోడ షాది ఖానాలు, చర్చిల మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెవెన్యూ కార్యాలయాల కు రంగులు వేయించి సుందరీకరణ చేయబడిందని, అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో బాత్రూంలో టాయిలెట్ల మరమతులతో పాటు సీలింగ్ ఫ్యాన్లు, వంట సామాగ్రిని సమకూర్చడం జరిగిందని, చలి తీవ్రతం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు స్వెటర్లను అందించడం జరిగినది కలెక్టర్ తెలిపారు. భూభారతి పథకంలో 21,581 దరఖాస్తులు వచ్చాయని అందులో 15,328 దరఖాస్తులు పరిష్కరించగా 6,253 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి కలెక్టర్ తెలిపారు. మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో 1129 అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతిరోజు ఉదయికించిన కోడిగుడ్డు, సంపూర్ణ భోజనం, గర్భిణీ మహిళలు, బాలింతలకు ప్రతిరోజు ఉడికించిన కోడిగుడ్డు, పాలు అందించడం జరుగుతుందని అదేవిధంగా 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు నెలకు సరిపడే బాలామృతం, కోడిగుడ్లను ఇవ్వడం జరుగుతుంది కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 12,780 సంఘాలకు 43.77 కోటరూపాలు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరిగిందని అదేవిధంగా 12,856 మహిళా సంఘాలకు 658.75 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ ఇచ్చి రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ముందుగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. స్త్రీనిధి ద్వారా 31 కోట్ల రూపాయల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 803 సంఘాలకు 17.71 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. చేత పెన్షన్ ద్వారా 1,08,086 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 26 కోట్ల 75 లక్షల రూపాయలు చెల్లించ బడుతున్నాయని ఆయన అన్నారు. జిల్లా పరిధిలో గల అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఈ సంవత్సరం 4 లక్షల 28 వేల మంది అవుట్ పేషెంట్లకు సేవలు అందించడం జరుగుతుందని, 9,966 మంది గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రుల లో ప్రసవాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా 1,41,418 మంది రోగులకు వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ను ప్రారంభించి 26 మంది క్యాన్సర్ రోగులకు కీమోథెరపీ చేయడం అయ్యిందని, వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా 20 పడకలను కేటాయించి చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అదనంగా కొడంగల్ వైద్య కళాశాల, భవనాల నిర్మాణం కోసం 124.50 కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు జిల్లాలో రోడ్ల విస్తరణతో పాటు వంతెనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అధిక పాల ఉత్పత్తికి గాను 37 లక్షల 50 వేల విలువ గల 10 టన్నుల హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై పంపిణీ చేయబడ్డాయని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఇప్పటివరకు 31695 మంది పేదల చికిత్స నిమిత్తం 86 కోట్ల 29 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం కింద 3 వేల 2 వందల లబ్ధిదారులకు 32 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.
వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీ శాఖ ద్వారా 47.86 నాటినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో పది కోట్ల రూపాయలతో అనంతగిరి కోర్ట్ పల్లి గుట్లపల్లి అంతారం బొమ్రాజ్ పెట్ జాఫర్ పల్లి లలో అర్బన్ పార్కులు మంజూరు చేయడం జరిగిందని వీటిలో అనంతగిరి అర్బన్ పార్క్ పనులు 80% పూర్తి అయ్యాయని కలెక్టర్ తెలిపారు.
ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్డు వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన, అదేవిధంగా నేరస్థులను పసిగట్టే డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ఎంతగానో ఆకర్షించబడ్డాయి. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కాలే యాదయ్య, బి.మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు రాజేశ్వరి, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పద్మశాలి, పరపతి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

» పద్మశాలి సంఘం అధ్యక్షులు బచ్చు ఆనందం

» కన్వీనర్, పర్వస్ సంఘాల జేఏసీ- హనుమకొండ వైద్యం రాజగోపాల్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 26**
హనుమకొండ జిల్లా అఖిలభారత పద్మశాలి సంఘం, పరపతి సంఘాల జేఏసీ హనుమకొండ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు బచ్చు ఆనందం, వైద్యం రాజగోపాల్ కన్వీనర్ పర్వస్ సంఘాల జేఏసీ హనుమకొండ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు బచ్చు ఆనందం మాట్లాడుతూ.. 77 సంవత్సరాలు గడిచినప్పటికిని ఇప్పటివరకు మన పద్మశాలీలు అన్ని రంగాల్లో అనగా ఉద్యోగాల్లో వ్యాపారాల్లో, ఇతర చేతివృత్తుల్లో చాలా బాగా రాణిస్తూ ముందుకు వెళ్తున్నారు. కానీ రాజకీయ ఎదుగుదలలో మాత్రం వెనుకబడి ఉన్నామని, ఈ సందర్భంగా పద్మశాలి కుల బాంధవులకు ఒకే ఒక విన్నపం చేస్తున్నాను.. ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఎలక్షన్ల తో పాటు రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఇతరత్రా సహకార సంఘాలు ఏవైనాప్పటికిని ప్రతి చోట మన పద్మశాలీలు బరిలో నిలబడి, రాజకీయంగా ముందుకు వెళ్లడం ఎంతో అవసరం అన్నారు. రాజకీయంగా వెళ్లేందుకు ముందుకు వచ్చే వారికి పద్మశాలి సంఘం పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అదే విధంగా వైద్యం రాజగోపాల్ కన్వీనర్ పర్వస్ సంఘాల జేఏసీ హనుమకొండ జిల్లా వారు మాట్లాడుతూ.. మన పద్మశాలీలు సంఘటితం కావాలంటే..మన పద్మశాలి సంఘానికి సంబంధించిన చిన్న కార్యక్రమమైనా, పెద్ద కార్యక్రమమైనా ఐకమత్యంతో సమిష్టిగా నిర్వహించుకుంటే సంఘంలో ఐక్యత మరింత బలపడుతుందని, ఈ ఐక్యతే భవిష్యత్‌లో మన రాజకీయ జీవనానికి దిశానిర్దేశం చేస్తూ, బలమైన బాటలను వేస్తుంది అన్నారు. కావున మనకు సంబంధించిన ప్రతి సాంస్కృతి కార్యక్రమాన్ని ఈ మధ్యకాలంలో జరిగిన బాపూజీ జయంతి, కార్తీకమాసం వన భోజనాలు, మార్కండేయ జయంతి ని స్ఫూర్తిగా తీసుకొని ,ముందు ముందు కూడా ప్రోగ్రాములు ఇలాగే నిర్వహించుకున్నట్లయితే మన వాళ్ళ ఐకమత్యం పెరగడానికి అవకాశం ఉంది. కావున అందరు కూడా ప్రతి కార్యక్రమానికి విధిగా హాజరై ఈ కార్యక్రమాలను అన్నింటిని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు చింతగింది శ్రీనివాస్ కార్యదర్శి కొక్కుల శ్రీనివాస్, బోప్ప శివశంకర్ పద్మశాలి సంఘం కమలాపూర్ అధ్యక్షులు బిట్ల వెంకటేశ్వర్లు రిటైర్డ్ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అలాగే కార్యవర్గము గైన సత్యనారాయణ,భావన రుషి, చక్రపాణి, గంజి నరహరి, లక్ష్మణ్, గాడి పెల్లి ప్రభాకర్ రామ చంద్రమోహన్, సిద్ధం కృష్ణ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





# రామకృష్ణ వీధిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా వందన కార్యక్రమానికి అధ్యక్షులు కార్యదర్శి కార్యదర్శి జెండా ఆవిష్కరణ కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు కూకట్పల్లి సిఐ కెవి సుబ్బారావు ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు. సిఐ ఎస్ఐ లకు రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ మేమంటూ సీట్లు అందజేయడం జరిగింది. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో ప్రతి సంవత్సరం జెండా కార్యక్రమము కాలనీవాసులు కమిటీ సభ్యులు సమక్షంలో నిర్వహించుకున్నాం అన్నారు. ఘన స్వాతంత్ర వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నాం పాల్గొన్న కాలనీవాసులకు సీఐ వెంకట సుబ్బారావు స్వీట్లు పండ్లు బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, సుధాకర్ కిషోర్ సునీల్ పటేల్ వెంకటేశ్వరరావు రాఘవేందర్ సూర్యనారాయణ కేవీ రావు తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన డాక్టర్ సురంజన్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 26**
జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో డాక్టర్ సురంజన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఖచ్చితంగా పోటీ చేస్తున్నానని డాక్టర్ సురంజన్ స్పష్టం చేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారికి ఇదే తన హెచ్చరిక అని ఆయన గట్టిగా హెచ్చరించారు. జమ్మికుంట అభివృద్ధే తన ధ్యేయం, లక్ష్యం అని పేర్కొన్న డాక్టర్ సురంజన్, నన్ను నమ్ముకున్న ప్రజలకు నా వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాయని వెల్లడించారు. వైద్య వృత్తి ద్వారా ఇప్పటివరకు అనేక మంది నిరుపేదలకు సేవలందించిన తాను, ఇకపై అభివృద్ధి దిశగా రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ నేతృత్వంలో పనిచేయడమే తన ధ్యేయమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ భావనలే తనకు మార్గదర్శకమని డాక్టర్ సురంజన్ అన్నారు. 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు పొనగంటి మల్లయ్య,సతీష్ రెడ్డి, దేశిని కోటి, వాసాల రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా "గణతంత్ర్య దినోత్సవ" వేడుకలు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 26**
గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రోటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయజెండా ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులు జాతీయగీతాలాపన చేశారు. ముందుగా రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, బోల్ల అమర్ లు పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ.. క్లబ్ అభివృద్ధి విషయంలో ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తగ్గేదే లేదని చెప్పారు. ఎన్పీడీసీఎల్ సహాయంతో వెనకవైపు కాంపౌండ్ వాల్, ముందు వైపు, ఉత్తరంవైపు ప్రహరీ గోడ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నిధులతో నిర్మించుకున్నామని అన్నారు. క్లబ్ కాంపౌండ్ లోపల సీసీ, గ్రీనరీని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ గుండు సుధారాణి సహకారంతో నెలరోజుల్లో పూర్తి చేయనున్నామని తెలిపారు. క్లబ్ నిధులను ఒక్కపైసా ఖర్చు చేయకుండా దాదాపు 50 లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేశామని, చేస్తున్నామని చెప్పిన వేముల జర్నలిస్టుల చిరకాల కోరిక నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి గౌరవ సభ్యులకు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస రెడ్డి, టీయూడబ్ల్యూజే ,ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రాంనారాయణ, రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, హన్మకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, వివిధ హోదాల్లో ఉన్న వివిధ యూనియన్ల నేతలందరితో కలసి ఈ చారిత్రక కార్యక్రమం చేపట్టనున్నమని ప్రకటించారు.




ఇంతటి కార్యక్రమానికి పూనుకున్న సందర్భంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అదేసమయంలో తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కలిగిన 200 నుండి 250 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో ఇంటిస్థలాలను అందిస్తామని, వచ్చేనెల 14వ తేదీ నుండి మొదటి వాయిదీ చెల్లింపునకు రెడీగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టుల నేతలు

భారతీయ వెలుగు
మంగళవారం జనవరి 27, 2026

# సూరారం కాలనీలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఎమ్మార్పీఎస్, డా.బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ**








ఐంయ1
76వ గణతంత్ర దినోత్సవాన్ని సూరారం కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ -- బాబు జగ్జీవన్ రామ్ ఓపెన్ పార్కు ఆవరణములో ఎమ్మార్పీఎస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారత రాజ్యాంగ విలువలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నేతలు రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాటం దేవయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అలాగే బురు రవి, మట్ట నర్సింలు, కలుమూరి సాంబా, బంసోడె కురుమయ్య, సుదర్శన్, రాజేష్, శ్రీనివాస్, బాలేష్, భాస్కర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో నిండిన ఈ వేడుకలు స్థానిక ప్రజల్లో దేశభక్తి, సామాజిక సమానత్వ భావాలను మరింత పెంపొందించాయి. చివరగా, అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం ముగిసింది.

# సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము వేడుకలు

**గజ్వేల్ జనవరి 26,, భారతీయ వెలుగు**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తూప్రాన్ రోడ్లో గల సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్ ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగురవేసిన ప్రిన్సిపల్ ఫాదర్ ఫీలిక్స్ అనంతరం రజిని కరస్పాండెంట్ సేవియర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు నృత్య ప్రవేశం చేసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్వాతంత్ర దినోత్సవ విశిష్టతనుతెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వతంత్రానికి అక్షరాల 77 సంవత్సరాలు. స్వేచ్ఛను ప్రసాదించిన ప్రతి ఒక్క స్వాతంత్రసమరయోధుడు త్యాగం చిరస్మరణీయం అని అన్నారు ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేడు మనం జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవం అని అన్నారు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉపాధ్యాయులు పిఈటి యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సిపిఐ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కట్టుబడి ఉండాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్, జనవరి 26 భారతీయ వెలుగు**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జగద్గిరిగుట్ట, మక్దుమ్ నగర్, శ్రీనివాస్ నగర్, శ్రీరామ్ నగర్, రంగారెడ్డి నగర్, ఐడిపిఎల్ కాలనీ, షాపూర్ నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకావిష్కరణలు నిర్వహించి దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం అనంతరం డా. బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి హక్కులను అందించిందని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. డా. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు కేవలం చట్టపరమైన అంశాలకే పరిమితం కాకుండా, ప్రజల నిత్యజీవితంలో అమలయ్యే విధంగా ఉండాలని ఆయన సూచించారు. మాట స్వేచ్ఛ, సమాన హక్కులు, వివక్ష రహిత సమాజం, న్యాయ పరిరక్షణ వంటి హక్కులను కాపాడుకోవాలంటే ప్రతి పౌరుడు రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. రాజ్యాంగ ఆత్మను కాపాడినప్పుడే గణతంత్ర వ్యవస్థ బలపడుతుందని స్పష్టం చేశారు. కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ ఎల్లప్పుడూ పోరాట పంథాలో ముందుంటుందని ఉమా మహేష్ పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధించడమే గణతంత్ర దినోత్సవం యొక్క నిజమైన లక్ష్యమని, అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలో అమలు చేయడమే దేశానికి నిజమైన సేవ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్, జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్?తో పాటు నాయకులు సదానందం, నర్సింహా రెడ్డి, కుమార్, సహదేవ రెడ్డి, వీరాస్వామి, సుధాకర్, సాయిలు, ముసలయ్య, రవి, సామెల్, యాదగిరి, జావీద్, జహంగీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాల మధ్య గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.

# కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- రాజ్యాంగ విలువల పరిరక్షణే లక్ష్యంగా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ పండుగ నిర్వహణ**



**కుత్బుల్లాపూర్, జనవరి 26: భారతీయ వెలుగు**
భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలో కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద సోమవారం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తించి ఆచరణలో పెట్టాలని సూచించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూల్యాలే దేశ ప్రగతికి పునాదులని, సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నారుల దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాల ఆలాపనతో సముదాయం మొత్తం దేశభక్తి వాతావరణంతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం స్వీట్ల పంపిణీ చేపట్టగా, ఈ వేడుకలు కాలనీవాసుల్లో దేశభక్తి భావాలను మరింత పెంపొందించాయని నిర్వాహకులు తెలిపారు.

# గాజులరామారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- కాలనీలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ... ప్రజల్లో దేశభక్తి జ్వాల రగిలించిన కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, జనవరి 26 భారతీయ వెలుగు**
76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి వివిధ కాలనీలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి సందేశాన్ని ప్రజలకు అందించారు.

సాబేర్ నగర్, జేఎన్?ఎన్?యూర్మ్ కాలనీ, చైతన్య కాలనీతో పాటు భవాని నగర్, పి.పి. నగర్, రోడా మేస్త్రి నగర్, ఉమాదేవి నగర్?లలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ కార్యక్రమాలు నిర్వహించారు.

అలాగే భవాని నగర్?లోని వికాస్ గ్రామర్ హై స్కూల్, పి.పి. నగర్?లోని ఏ.ఎం.ఎస్ హై స్కూల్?లలో విద్యార్థుల సమక్షంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ,"మన రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గుర్తుంచుకొని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని మరింత బలపరచాలి" అని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము వేడుకలు జరిగాయి



**గజ్వేల్ జనవరి 26,భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రజ్ఞాపూర్ ఏసీపీ, ఆఫీసుల్లో, నరసింహులు ,గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్ సిఐ రవికుమార్ గజ్వేల్,ట్రాఫిక్, పోలీస్ స్టేషన్లో, సీఐ, మురళి, జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశమంతటా ఈరోజు ఆనందంగా జరుపు కుంటున్న గణతంత్ర దినోత్సవము ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐలు రవికుమార్ ,మురళి రూరల్ సీఐ రవి రాజ్ ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భారతీయ వెలుగు జనవరి 26 సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా జనగాం గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద కూడలిలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన నాయకులు కొండూరు వంశీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ గీతం ఆలపించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాటాల ఫలితంగానే నేడు భారత ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారన్నారు.ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. భారతీయులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బైకని రాజు,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జీ రహమాన్,సీనియర్ నాయకులు కొండూరు స్వామి,నాతి కృష్ణయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మంచాల జంగయ్య,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయ,మాజీ ఉప సర్పంచ్ కొండూరు మల్లేష్,యువజన సంఘం నాయకులు ఐతరాజు కిరణ్,రవి,రాజు,కప్పల కిరణ్, శనిగల నరేష్,నాతి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీపీ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

**- కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ**



**కుత్బుల్లాపూర్, జనవరి 26 భారతీయ వెలుగు**
కూకట్?పల్లి డివిజన్ డీసీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, విలువలు ప్రతి పౌరుడు గౌరవించాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు ఎల్లప్పుడూ సేవా భావంతో పనిచేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మార్మోగింది.

# సూరారం కాలనీలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఎమ్మార్పీఎస్, డా.బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ**



**సూరారం, జనవరి 26 భారతీయ వెలుగు**
77వ గణతంత్ర దినోత్సవాన్ని సూరారం కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ -- బాబు జగ్జీవన్ రామ్ ఓపెన్ పార్కు ఆవరణములో ఎమ్మార్పీఎస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారత రాజ్యాంగ విలువలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నేతలు రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాటం దేవయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అలాగే బురు రవి, మట్ట నర్సింలు, కలుమూరి సాంబా, బంసోడె కురుమయ్య, సుదర్శన్, రాజేష్, శ్రీనివాస్, బాలేష్, భాస్కర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో నిండిన ఈ వేడుకలు స్థానిక ప్రజల్లో దేశభక్తి, సామాజిక సమానత్వ భావాలను మరింత పెంపొందించాయి. చివరగా, అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం ముగిసింది.

# పిడిచెడ్ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము వేడుకలు

**గజ్వేల్ జనవరి 26,, భారతీయ వెలుగు**
**77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన సర్పంచ్ పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి వారితోపాటు గ్రామపంచాయతీ**




**పాలకవర్గం ఉప సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ గ్రామ యువ నాయకులు పెద్దలు**




**పాల్గొన్నారు**


TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 27, 2026

# వాహనాలపై అనధికారిక ప్రెస్, అడ్వకేట్ , హెచ్ ఆర్ సి,గుర్తులకు చెక్

## – నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఐ&పీఆర్ శాఖ

**భారతీయ వెలుగు హైదరాబాద్, జనవరి 26:**

తెలంగాణ రాష్ట్రంలో వాహనాలపై అనుమతి లేకుండా ప్రదర్శిస్తున్న ప్రెస్, అడ్వకేట్, మానవ హక్కులు ( హెచ్ఆర్సి) సంబంధిత పేర్లు, ప్రభుత్వ చిహ్నాలు, లోగోలు, స్టిక్కర్లు, ముద్రలు తదితర గుర్తుల వినియోగాన్ని కఠినంగా అరికట్టాలని సమాచార , ప్రజాసంబంధాల ఐ ఎన్ పి ఆర్ శాఖ ఆదేశాలు జారీ చేసింది.


DEPARTMENT OF INFORMATION AND PUBLIC RELATIONS :: HYDERABAD

Memo No. 009634/MR/2025. Dated: 22-01-2026.

Sub:- I&PR Department – Media Relations – displaying of unauthorized and misleading HRC related titles, Government emblems, Advocate and PRESS symbols by vehicles in Telangana – instructions -Reg.

Ref:- 1. Circular Memo No.5207/R/2025, dated: 20.01.2026 from Transport Commissioner

The Transport Commissioner vide memo at reference cited informed that the Hon'ble High Court of Karnataka in it's judgement, dated: 04.04.2025 in W.P.No.4635 of 2024 has inter-alia directed for removal of all kinds of unauthorized Flags, Emblems, Names, Symbols, Stickers, Seals, Logos of any kind which are placed on the Registration Plates in violation of Rule 50 and Rule 51 of Central Motor Vehicle Rules, 1989 and the Ministry has advised to ensure strict enforcement of Rule 50 and 51 of CMV Rules with respect to form and manner of display of Registration marks on the Motor Vehicles and Regulation 36 of the Motor Vehicles (Driving) Regulations, 2017.

The Transport Commissioner has instructed to strictly enforce the following legal provision to curb the unauthorised use of Flags, Emblems, Names, Symbols (Advocate/Press), Stickers, Seals, Logos and misleading Human Rights-related titles, which tend to mislead the public into assuming official status:

"Only accredited media personnel recognized by the Information & Public Relations Department are permitted to use the term "Press" on vehicles. Un authorized use amounts to impersonation. In all cases, "Press" markings shall not be displayed on Registration Plates".

Hence, all the DPROs are instructed to give wide publicity regarding the strict enforcement of the above legal provision and to curb the misuse of the press symbol by the journalists, in their districts.

Sd/- Ch. Priyanka
Spl. Commissioner

To
All the DPROs
Copy to
RJD Multi Zone I&II.

//f.b.o//

Asst. Director (FAC)

రవాణా కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన సూచనల మేరకు, కర్ణాటక హైకోర్టు 04-04-2025న ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర మోటారు వాహన నిబంధనలు--1989లోని రూల్ 50, 51లు , మోటారు వాహనాల (డ్రైవింగ్) నిబంధనలు--2017లోని రెగ్యులేషన్ 36ను కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లపై లేదా ఇతర భాగాలపై ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అధికారిక హోదా ఉన్నట్టు భావింపజేసే జెండాలు, గుర్తులు, పేర్లు, స్టిక్కర్లు, సీల్స్, లోగోలు వినియోగం పూర్తిగా నిషేధమని అధికారులు తెలిపారు.

ప్రత్యేకంగా, సమాచార , ప్రజాసంబంధాల శాఖ ద్వారా గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులకు మాత్రమే 'ప్రెస్' అనే పదాన్ని వాహనాలపై వినియోగించే అనుమతి ఉంటుంది.

అనుమతి లేని వారు 'ప్రెస్' గుర్తు ఉపయోగిస్తే అది నకిలీ అధికార హోదాగా పరిగణించబడుతుంది.ఎట్టి పరిస్థితుల్లోనూ వాహన రిజిస్ట్రేషన్ ప్లేట్లపై 'ప్రెస్' గుర్తును ప్రదర్శించరాదు.ఈ నేపథ్యంలో జిల్లాల్లో ప్రెస్ గుర్తుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్ని జిల్లా ప్రజాసంబంధాల అధికారులను (డిపిఆర్ ఓ లు) ఐఅండ్‌పీఆర్ శాఖ ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు

# ఖిలా వరంగల్ ఈద్గా మసీదు ముందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారతీయ వెలుగు వరంగల్, జనవరి 26**

ఖిలా వరంగల్ ఈద్గా మసీదు ముందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. తవకల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మరియు ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎం.ఏ.జబ్బర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.జనవరి 26న నిర్వహించిన ఈ వేడుకల్లో ఎం.ఏ. జబ్బర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,భారత రాజ్యాంగం మతం, కులం, వర్గ భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి భారతీయుడి ప్రాథమిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయులు, అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరచిపోలేమని,వారి కలలను సాకారం చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ గీతం ఆలపించగా, పాల్గొన్నవారు జాతీయ ఐక్యత నినాదాలతో వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు.మీడియాతో మాట్లాడుతూ ఎం.ఏ. జబ్బర్,ఇటువంటి వేడుకలు దేశ ఐక్యత,సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు.చారిత్రాత్మక నగరమైన వరంగల్‌లో సంప్రదాయాలను సజీవంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని చెప్పారు.రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరించి దేశాభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యంగా యువతకు ఆయన విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు,తవకల్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు,ఎండి చాంద్ పాషా, ఎండి అలావుద్దీన్ సంగ్రీ,మీర్జా హసన్ అలీ బేగ్,ఎండి మషూక్, ఎండి ముఖీర్,యాకూబ్, మోయిన్, సాదిక్,అష్రఫ్,సలీమ్, మెహబూబ్ జాని, షరాఫుద్దీన్, రబ్బాని,అజ్జు,దస్తగిర్,ఇబ్రహీం, అంకుష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఫేస్ - 2 కాలనీలో.. ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 26**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం హనుమకొండ లోని టీఎన్జీవోస్ ఫేస్-2 కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలనీ కమిటీ నాయకులతో కలిసి టీఎన్జీవోస్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు లక్కిరెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి గణతంత్ర హోదా వచ్చిన చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీలో ఘనంగా నిర్వహించుకున్నామని వారన్నారు. రాజ్యాంగ విలువలు, దేశభక్తి భావాలు ప్రతి పౌరునిలో మరింత బలపడాలన్నారు. అదే విధంగా కాలనీ ఫౌండర్. నాయకులు పింగిలి అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నాం అన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ, యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐకమత్యం, సమానత్వం, సోదరభావం వంటి గణతంత్ర దినోత్సవ సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన కోరారు. అదే విధంగా ఇటీవల టీఎన్జీవోఎస్ కాలనీలో కాలనీ మొత్తం ముంపుకు గురిగాక, చాలా కాలనీలు నీట మునిగి కుటుంబాలు చాలా నష్టానికి గురయ్యాయి. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు దృష్టికి తీసుకు పోగా.. ప్రభుత్వం దృష్టికి



తీసుకెళ్లి గోపాల్పూర్ ఊర చెరువు, రిటర్నింగ్ వాల్, కాలనీల అభివృద్ధి కోసం రూ. 7 కోట్లు ప్రతిపాదనలు పంపగా, రూ. 4 కోట్లు మంజూరయ్యాయని, మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే నాగరాజుకు ఈ సందర్భంగా పింగిలి అశోక్ రెడ్డి, కమిటీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ ప్రెసిడెంట్ నల్లల రాజిరెడ్డి, నాయకులు ఉమామహేశ్వర్, సంపేట రాఘవులు, బైరెడ్డి మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, విజేందర్ రెడ్డి, కనకరాజు దశరథ రామ్ రెడ్డి నారాయణ, చిన్నారి విద్యార్థులు కాలనీవాసులు తదితరులు. 77.వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# కలెక్టరేట్ లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 26**

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ( కలెక్టరేట్) ప్రాంగణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ నృత్యాలతో పాటు జానపద జానపద గీతాలు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. అదేవిధంగా ప్రభుత్వ విద్యారణ్య సంగీత నృత్య కళాశాల విద్యార్థులు పేరిణి నృత్యం ఆకట్టుకుంది. ఇదే కళాశాలకు చెందిన విద్యార్థులు వయోలిన్ సంగీతం మంత్రముగ్ధుల్ని చేసింది. విద్యార్థిని తేజశ్రీ ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకుంది. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు పలు దేశభక్తి జీతాలను ఆలపించారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ నగర మేయర్




గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి.శ్రీనివాసరావు, జిల్లా




చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, జిల్లా అధికారులు, ఉద్యోగులు తిలకించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్ కుమార్ వివరించారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 26**

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్. నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రూ. 250 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందుతున్నాయంటే దానికి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు. వర్ధన్నపేటకు మమునూర్ ఎయిర్‌పోర్టు



అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితమని పేర్కొన్నారు. తాను గతంలో వైద్యురాలిగా పనిచేసిన ఏరియా ఆసుపత్రికి ఇప్పుడు సొంత భవనం నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1 కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు -- చేతల



ప్రభుత్వం అని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని ప్రజలను కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**భారతీయ వెలుగు వరంగల్, జనవరి 26**

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వరంగల్ మండి బజార్‌లోని ఫెడరేషన్ కార్యాలయం ముందు జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కార్యదర్శి ఎం.ఏ. నయీం కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు వహిద్ గుల్షన్ మాట్లాడుతూ,ఎన్నో త్యాగాల ఫలితంగా భారత రాజ్యాంగం రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్,ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ వంటి మహానుభావుల సేవలు అమూల్యమైనవని అన్నారు.వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా,కార్యదర్శి ఎం ఏ నయీం, కోశాధికారి మహమ్మద్ అమీర్ ఖాన్, ముఖ్య సలహాదారులు వహీద్ గుల్షన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ మునావర్,జాయింట్ సెక్రెటరీ ఫెరోస్ ఖాన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ యహీయా జబ్రీ, మహమ్మద్ ఇక్బాల్ అలీ, మహమ్మద్ అమీర్ నాజ్, మహమ్మద్ ముస్తాక్ హుస్సేన్, మహమ్మద్ షఫీ,మహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ అమ్జత్, మహమ్మద్ రసూల్,మహమ్మద్ రఫీక్, హలీమ్ షరీఫ్,లియాఖాత్, షరీఫ్, సర్వర్, జావిద్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి రాజీనామా చేసిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 26**



వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఎల్లుండి తిరిగి బీఆర్ఎస్ లో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు తన అనుచరులతో సమావేశమై బిజెపిని విడాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆరూరి రమేష్ నిర్ణయంతో వర్ధన్నపేట రాజకీయాల్లో చర్చ మొదలైంది. వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచిన చరిత్ర ఉంది. 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఈ క్రమంలో 2024 మార్చిలో బిజెపిలో చేరారు. తాజాగా బిజెపికి రాజీనామా చేస్తూ.. తిరిగి మళ్లీ బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్తున్నట్టు ప్రకటించారు.

# తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య






**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 26**

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.15 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసన సభ్యురాలు యశస్విని రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపనలు చేశారు.అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ కన్వెన్షన్ హాల్ నిర్వహించిన తొర్రూరు పట్టణ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు భూక్యా ఉమా నాయక్, జిల్లా కలెక్టర్ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న ఖని ఏడీఈ వెంకటేశ్వర్లు

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
హన్మకొండ నక్కల గుట్టలోని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పలువురు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసారు. వివిధ అంశాలలో ప్రగతి కనబరచి, వినియోగదారులకు అత్యుత్తమ సేవలందించినందుకుగాను గోదావరిఖని ఏడీఈ వెంకటేశ్వర్లుకు సంస్థ సీ, ఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. కాగా వెంకన్న గా సుపరిచితులైన ఏడీఈ వెంకటేశ్వర్లు ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల సంస్థ ఉద్యోగులు, ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు పూర్తి ఏర్పాట్లు

భీమదేవరపల్లి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర కు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జాతర కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య తెలిపారు. గత 44 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జాతరలో భక్తులకు ఇబ్బందులు జరగకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం విద్యుత్, మంచినీరు, చలువ పందిర్లు, స్థానాల కోసం వాటర్ ట్యాంకులు, విశాలమైన రోడ్లు ఏర్పాటు చేశారు. స్వాగత తోరణం తోపాటు సమ్మక్క సారలమ్మ గద్దెలకు రంగులు వేసి ముస్తాబు చేశారు. జాతరకు భక్తులు వచ్చి వెళ్లడానికి హుస్నాబాద్, హుజురాబాద్, వరంగల్, సిద్ధిపేట, హనుమకొండ డిపోల బస్సులు నడుస్తున్నాయి. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క దేవతలు గద్దెలకు చేరుతారు. శుక్ర, శని వారాలు భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది. శనివారం రాత్రి దేవతలు వన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది. జాతర విజయవంతం చేయడానికి చైర్మన్ జక్కుల ఐలయ్యతోపాటు ధర్మకర్తలు అహర్నిశలు పనిచేస్తున్నారు.





## ఉత్తమ అంగన్వాడి హెల్పర్ గా స్వరూప

భీమదేవరపల్లి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంగన్వాడి ఆరవ సెంటర్ హెల్పర్ గా పనిచేస్తున్న పుల్ల స్వరూప ఉత్తమ అంగన్వాడి హెల్పర్ గా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండలో కలెక్టర్ స్నేహ శబరిష్ తో ప్రశంస పత్రం అందుకున్నారు. స్వరూప ఉత్తమ సేవలకు గాను జిల్లాలో గుర్తింపు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## క్రీడలతోనే దేశానికి కీర్తి ప్రతిష్టలు..

### – ప్రముఖ వెయిట్ లిఫ్టర్ గౌతమ్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
క్రీడలతోనే దేశానికి కీర్తి ప్రతిష్టలు పెంపొందిస్తాయని ప్రముఖ వెయిట్ లిఫ్టర్ గౌతమ్ అన్నారు. ఈ మేరకు సోమవారం గౌతమ్ వెయిట్ లిఫ్టింగ్ సెంటర్ ఆవరణలో 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెయిట్ లిఫ్టర్ గౌతమ్ త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో క్రీడల పాత్ర కీలకమని, యువత క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ వేడుకలలో సయ్యద్ తాజుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్, దాసరి ఎల్లయ్య, నగునూరి రాజయ్య గౌడ్ ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.



## రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు 26వ జనవరి, దేశ ప్రజలకు పండుగ రోజు - వంచ శ్రీనివాస్ రెడ్డి

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 26**
తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ నియోజక వర్గ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగుర వేసి దేశ ప్రజలకు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని వంచ శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మహోన్నత రాజ్యాంగాన్ని లిఖించిన, దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి నాగుల బాలగౌడ్, దామెర సత్యం, రొడ్డ శ్రీనివాస్, రొడ్డ శ్రీధర్, ఎర్రవెల్లి రవీందర్, ఆకుల కాంత్తయ్య, ఎల్లిమిళ్ల కిషన్, కళ్యాడపు నరేష్, సందబోయినా రాజేశం, ఎర్రవెల్లి వినీత్, వేముల రాజేశం, దాసరి రామకృష్ణరెడ్డి, సాయిల్లా రాజమల్లయ్య, ఇట్టా మల్లేశం, లక్ష్మణ్ రావు, దామోదర్ రావు, మహిబూబుఖన్, కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరిలో ఎన్టీపీసీ సౌర విద్యుత్ కేంద్రం ప్రారంభం







**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 26:**
రామగుండం, తెలంగాణ ఎన్టీపీసీ పరిశ్రమల్లో 77వ గణతంత్ర దినోత్సవం సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులచే ఆకట్టుకునే కవాతుతో వేడుకలు ప్రారంభించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా గాలిలోకి మూడు రంగుల బెలూన్లు ఎగరవేశారు. ఈడీ చందన్ కుమార్ సమంత ప్రసంగిస్తూ.. ఎన్టిపిసి జలాశయం సమీపంలో నిర్మిస్తున్న 170 మెగా వాట్ల సౌర విద్యుత్ కేంద్రం పనులు పూర్తయ్యాయని.. దీనిని ఫిబ్రవరి మూడో వారంలో ప్రారంభించనున్నామని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. తెలంగాణ ప్రాజెక్టు స్టేజ్-2 పనులు త్వరలో ప్రారంభం కానీ ఉన్నాయని.. రామగుండం ప్రాజెక్టు 88 శాతం పీఎల్ఎఫ్ తో, తెలంగాణ ప్రాజెక్టు 91 శాతం పిఎల్ఎఫ్ తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయని.. ఇది ఉద్యోగులు, అధికారుల కృషితో సాధ్యమైందని అన్నారు. రామగుండం పరిశ్రమలో ఎఫ్జీడీ పనులు త్వరలో పూర్తికానున్నాయని ఆయన వివరించారు. రామగుండం ఉద్యోగుల అంకితభావం, నిబద్ధతల పట్ల ఆయన గర్వం వ్యక్తం చేశారు. దేశ ఇంధన రంగానికి వారి గణనీయమైన కృషిని గుర్తించారని.. కృషి, అంకితభావంతో, రామగుండం ఎన్టీపీసీ దేశానికి స్థిరమైన, నమ్మదగిన శక్తిని అందిస్తూనే ఉందని ఆయన పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవానికి రంగు, ఆకర్షణ, శక్తిని జోడించిన ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమం ద్వారా వేడుకలు మరింత సుసంపన్నం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులకు అత్యుత్తమ కృషికి గుర్తింపుగా మెరిటోరియస్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత, ఎంజీఎం సిగ్దర్, జీఎంలు, సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్, అధికారులు, దీప్తి మహిళా సమితి సభ్యులు, యూనియన్లు, సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్జీ 1 ఏరియాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఆర్జీ-1 జియం ఆఫీసు, జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు డి.అనిత లలిత్ కుమార్, జీయం క్వాలిటీ సుజాయి మంజుందర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి, యస్.అండ్ పి.సి, ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ సింగరేణి ఉన్నత పాఠశాల, వివిధ ప్రయివేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జియం మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇక్కడికి విచ్చేసిన సింగరేణీయులు, సింగరేణీయుల కుటుంబ సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, యూనియన్ నాయకులకు, మీడియా మిత్రులకు, పురప్రముఖులకు, పురజనులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. ఆర్జి-1 ఏరియాలో ఎల్.మాలతీ సూర్యానారాయణ, డైరెక్టర్ ఆపరేషన్స్ సతిమణి, ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన సింగరేణి సేవా భవన్, సేల్స్ కౌంటర్ లను ప్రారంభించారు. మున్సిపల్ కార్పొరేషన్ ప్రక్కన సింగరేణికి సంబంధించిన 4.50 ఎకరాల ఖాళీ స్థలంలో రూ.86 లక్షల వ్యయంతో నూతనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమానికి రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమములో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సి.ఎం.ఓ.ఐ అధ్యకుడు బి.మల్లేష్, ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీరు రామమోహనరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు, నాగేశ్వర్ రావు, ఎసియంవో డాక్టర్ అంబిక, ఆంజనేయులు, చిలుక శ్రీనివాస్, డి.రమేష్, సాయి ప్రసాద్, జితేందర్ సింగ్, వరప్రసాద్, కుమారా స్వామీ, ధన లక్ష్మి భాయి, పైడిశ్వర్, రమేష్, రవీందర్ రెడ్డి, బ్రహ్మాజీ రావు, లక్ష్మి రాజు, మోహన్ రావు, రమేష్ బాబు, సుదీర్ జక్కుల్ వార్, సురేష్, సీనియర్ హనుమంత రావు, సేవా సెక్రటరి బీనా సింగ్, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరిష, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మంత్రివర్యులు, శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం: రాజేంద్రనగర్, జనవరి 26/ భారతీయ వెలుగు ప్రతినిధి.**
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్ డివిజన్, భవాని కాలనీ ప్రేమావతిపేట్ కెన్వర్త్ ప్రావిడెంట్ అపార్ట్‌మెంట్ ఆవరణలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్?చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధులను, రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని కలకాలం సంరక్షించుకునే ప్రతిజ్ఞను మనమందరం తీసుకోవాలని పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీజీ నాయకత్వంలో ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని గుర్తుచేశారు.
దశాబ్దాల బానిస సంకెళ్లను తెంచిన అమరవీరులందరికీ ఈ రోజున కృతజ్ఞతా భావంతో స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. 1950 జనవరి 26న భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిందని, సార్వభౌమ, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్రంగా దేశాన్ని ముందుకు నడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కృషి చేయాలని కోరారు. భిన్న కులాలు, మతాలు, భాషలు ఉన్నప్పటికీ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే రాజ్యాంగ సూత్రంతో భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.
ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చుకున్న చారిత్రాత్మక రోజు ఇదని పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా నేర్పిందని తెలిపారు. అపార త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్రాన్ని పరిపూర్ణం చేస్తూ, జాతీయ సమైక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, సామాజిక న్యాయాన్ని అందించడం మన అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉండాలని, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా ఫలాలు అందరికీ అందాలని ఆకాంక్షిస్తూ 'జై హింద్'తో తన సందేశాన్ని ముగించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు, స్వాతంత్ర సమరయోధులు, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.



## భరాత్‌కు ప్రపంచదేశాల శుభాకాక్షంలు

**చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు**
భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. చైనా, రష్యా, అమెరికా, ఫ్రాన్స్, ఈయూ, ఇరాన్, నేపాల్, ఆస్ట్రేలియా, భూటాన్ మొదలైన దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈసందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. 'భారత్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. చైనా, భారత్ ఎప్పటికీ మంచి పొరుగువారిగా, స్నేహితులుగా ఉంటాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను, సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఎదురుచూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సందేశమి÷-చారు. భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశం యూఎస్‌ల మధ్య చరిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. రక్షణ, ఇంధనం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారత్ అమెరికాల మధ్య సహకారం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో

రూబియో పేర్కొన్నారు. భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గతంలో భారత్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో విలువైన జ్ఞాపకం. భారత్, ఫ్రాన్స్‌ల బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఫిబ్రవరిలో కలుద్దాం అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సందేశం వెలువరించారు. భారతీయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉంది. భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. ఐరోపా యూనియన్‌తో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత ముందుకువెళ్లాలని కోరుకుంటున్నాం యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ తెలిపారు.

# టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**భారతీయ వెలుగు  కరీంనగర్ జనవరి 26**
టిఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహిశీచి మాట్లాడుతూ, పరాయి పాలనను అంతమొందించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి వీరోచితంగా పోరాడి రక్తాన్ని చిందించిన మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనకు లభించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వమని తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోలు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమానికి, పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరై జాతీయ పతాకానికి వందన సమర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన 'ఎట్ హోం' కార్యక్రమంలో పాల్గొని, జాతీయ ఓటర్ల దినోత్సవం



సందర్భంగా రాష్ట్రస్థాయిలో విశిష్ట గౌరవం దక్కించుకున్న జిల్లా కలెక్టర్ ని పూలగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు,కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి,రాగి శ్రీనివాస్, మడిపల్లి కాళీచరణ్, నరసింహారావు, అరవింద్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి,




ప్రసాద్ రెడ్డి, గంగార రమేష్, ఏవి రాజేశ్వరరావు, రాజేష్ భరద్వాజ్, పోలు కిషన్, కామ సతీష్, సుమంత్ రావు, నాగరాజు, వాస్తవికు శ్రీమాన్ రెడ్డి, శారద, సబితా, లత, శైలజ, హరి ప్రియ.నాలుగో తరగతి ఉద్యోగులసంఘంఅధ్యక్ష--కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, శ్రీనివాసరావు, నగేష్ గౌడ్, లవ కుమార్, నాగుల అనిల్, పవన్, వెంకట్ రెడ్డి, అస్గర్, కమలాకర్, పూర్ణచందర్ రెడ్డి, కరుణాకర్ తదితర ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్‌జి ఓసి?పి 3లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారతీయ వెలుగు  ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
సింగరేణి ఆర్ జి2 ఏరియా ఆర్‌జి ఓసి పి3 అవ్వరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గని ప్రాజెక్టు ఆఫీసర్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఓసి పి3 లోని కార్మికులకు, కార్మిక నాయకులకు, సూపర్వైజర్లకు, అధికారులకు, ఇతర సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ అధికారులుగా ఎంపికైన ఉద్యోగులను అభినందించారు. ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన వారు కూడా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని అర్థవంతం చేసుకొనేందుకు, భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాదించేందుకు గాను ప్రత్యేక రాజ్యాంగాన్ని



రూపొందించుకొని 1950 జనవరి 26వ తేదీన మన దేశం సర్వసత్తాక సార్వభౌమాధికార ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ భారతదేశం ప్రతి సంవత్సరం ఈ రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నది. రాజ్యాంగ నిర్మాణములో డా. బిఆర్ అంబేద్కర్ కృషి వల్ల ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వాన్ని నేడు ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, మన దేశం ఏటేటా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ తన ప్రతిభను మరింత మెరుగు పరుచుకుంటూ అగ్ర దేశాల సరసన నిలిచింది అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రం, బహుమతుల ప్రధానం చేశారు. సంక్షేమ అధికారి సాయికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏ?ఐ?టియూసి బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, గని మేనేజర్ భారత్ కుమార్, పిట్ కార్యదర్శి మహేందర్, సిఎం ఓ ఏఐ సెంట్రల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, గని అధికారలు లక్ష్మణ్ రావు, రాజశేఖర్, నాగేశ్వరరావు, వినోద్, శ్రీ శంకరయ్య, అజీజ్, షిఫ్ట్ ఇంచార్జీలు, అన్ని యూనియన్ల నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచిగా చదువుకో బిడ్డ..

**- ఏదైనా ఆపద ఉంటే హరీష్ రెడ్డి ఆదుకుంటడు**
**- రాబోయే రోజుల్లో రామగుండంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ టవర్ ఏర్పాటుకు సహకరిస్తాం..: కెటిఆర్**
**- ఖనికి చెందిన పేద విద్యార్థికి వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ల్యాప్ టాప్ అందజేసిన హరీష్ రెడ్డి**

**భారతీయ వెలుగు  ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని చౌరస్తాకు చెందిన మేకల రవి సుమన్ తండ్రి మేకల (రేడియం) శ్రీనివాస్ కుమారుడు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో బిఏ హానర్స్ ఇన్ మాస్ మీడియా కమ్యూనికేషన్ లో విద్యనభ్యసిస్తున్నారు. విద్యలో భాగమైన ల్యాప్ టాప్ అవసరం ఉండగా తన చదువులో ల్యాప్ టాప్ లేక ఇబ్బందులు



పడుతున్నారని, విషయం తెలుసుకున్న రామగుండం నియోజకవర్గం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, వ్యాల్ల హరీష్ రెడ్డి సోమవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో రవి సుమన్ కు కేటీ రామన్న చేతులమీదుగా ల్యాప్ టాప్ అందజేశారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పేదల పక్షపాతిగా, నిరుపేదలు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు వివిధ వర్గాలకు చెందిన ఆపదలో ఉన్నవారికి అండగా వివిధ రకాలుగా హరీష్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక మంచి యువతకు ఉపాధి కల్పించేలా ఐటి టవర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు అలాగే రవి సుమన్ మంచిగా చదువుకొని.. ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలువాలని.. ఇలాంటి పేదవారిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని హరీష్ రెడ్డికి సూచించారు. రవి సుమన్ కుటుంబ సభ్యులు హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ మెంబర్ తస్నిం బాను, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం చట్టబద్ధంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి..

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**భారతీయ వెలుగు  ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసులు నిరంతరం చట్టాన్ని గౌరవిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక విలువలు లభించాయని తెలిపారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో ప్రతి పౌరుడు మెలగాలని సూచించారు. రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో



ఈరోజు మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రతి భారతీయుడి హృదయంలో గణతంత్ర దినోత్సవం ఒక ప్రత్యేకమైన దినమని అన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే గణతంత్ర దినోత్సవమని,వారి ప్రాణత్యాగాల వల్లనే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు.అలాంటి మహనీయులను ఎప్పటికీ



స్మరించుకోవాలని అన్నారు. పోలీసు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి సీపీ స్వహస్తాలతో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, వివిధ ఇన్స్పెక్టర్లు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, వివిధ వింగ్స్ సిబ్బంది, సీపీఓ సిబ్బంది, సీఏఆర్ హెడ్క్వార్టర్స్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# 62 వ డివిజన్లో ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు

**భారతీయ వెలుగు  కరీంనగర్ జనవరి 26**
77వ రిపబ్లిక్ దినోత్సవంను పురస్కరించుకొని 62 వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు , కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి పూరేళ్ళ సరోజ జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగిశీది .అనంతరం మాట్లాడుతూ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణ ప్రజలకు , స్థానిక 62వ డివిజన్ ప్రజలకు , ప్రజా ప్రతినిధుల అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలుపుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించి ఆచరించాలని , గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తి, బాధ్యత



భావనను మరింత బలపరిచే గొప్ప పర్వదినమని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, విధులను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం,



న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆమె అభిప్రాయపడ్డారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయం ఎదుట తాసిల్దార్ రాజేష్, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఏవో పద్మ, విద్యా వనరుల కార్యాలయం ఎదుట ఎంఈఓ సునీత రాణి, మహిళ శిశు సంక్షేమ శాఖ ఎదుట సిడిపిఓ స్వరూప, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ రాజు, ముల్కనూర్ ఉప తపాల కార్యాలయం ఎదుట సబ్ పోస్ట్ మాస్టర్ ఎండి రఫీ జాతీయ జెండాను ఎగురవేశారు.

## కీర్తిశేషులు వంగ మధుసూదన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా: చంపాపేట్ డివిజన్, తేదీ 26 జనవరి/ భారతీయ వెలుగు ప్రతినిధి.**



ఈరోజు ఉదయం 12 గంటలకు బీజేపీ కేంద్రమంత్రి శ్రీ జీ.కిషన్ రెడ్డి కర్మన్ఘాట్‌లో కీర్తిశేషులు, చంపాపేట్ మాజీ కార్పొరేటర్ శ్రీ వంగ మధుసూదన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
గత జనవరి 24న శ్రీ వంగ మధుసూదన్ రెడ్డి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి , వారి మరణానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలాగే కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి, నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మధుసూదన్ రెడ్డి కుమారుడితో మాట్లాడి, కుటుంబానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**మహేశ్వరం :బడంగ్పేట్. తేదీ 26 జనవరి/ భారతీయ వెలుగు  ప్రతినిధి.**



మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పరిధిలోగల బాలాపూర్, బడంగ్?పేట్, నాదర్గుల్ డివిజన్లలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు కాలనీల వాసుల ఆహ్వానం మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.



అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పన కోసం ఎంతో మంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, లోతైన పరిశీలనతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు.
బ్రిటీషు పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత, స్వాతంత్ర పోరాట ఆశయాలను నెరవేర్చుతూ దేశ పౌరులందరినీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించాలనే లక్ష్యంతో రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మహత్తర రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగాలు చేసిన సమరయోధులను ఈ సందర్భంగా అందరం గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మోహమ్మద్ తాజుద్దీన్

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 26**



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయశీ, 61 డివిజన్ కాశ్మీర్ గడ్డ ,32 వ డివిజన్ హుస్సేనీపుర లో జెండా ఎగురవేసిన అనంతరం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 1950 జనవరి 26 రోజున రాజ్యాంగం అమలు పరిచిన రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందనీ అన్నారు .కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ కలిమొద్దీన్, కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్ లయీాఖ్ ఖాద్రీఅబ్దుల్ రహ్మాన్ హాజీ భాయ్ ఎండీ చాంద్ , ఎండీ సాజిద్, 32 వ డివిజన్ బాధ్యులు సిరాజ్ భాయ్ ,సలీం ,అబ్దుల్ బారీ బషీర్ నవీద్ ఫిరోజ్ ఆరిఫ్ ఖాన్ షకీర్ అతీఫ్ అహ్మద్ భాయ్ అబ్దుల్ గఫ్ఫర్ మాజిద్ అఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో

### - గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారతీయ వెలుగు  కరీంనగర్ జనవరి 26**



జ్యోతినగర్ 63వ డివిజన్ లో విశ్రాంత ఉద్యోగుల ఆద్వర్యంలో ఘణంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు.ఈ ఉత్సవంలో రాగి సత్యనారాయణ బిజెపి విశ్రాంత ఉద్యోగులు,లాల మురళి కన్వీనర్,రొంటాల కేశవ రెడ్డి భూపతి మురళి,నారాయణ రెడ్డి,శంకరయ్య ప్రధాన ఉపాధ్యాయులు, రత్నాకర్ రెడ్డి,వాసు బిజెపి,మంచుకట్ల ప్రభాకర్,శంకరయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 27, 2026

## జోగిపేట గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్





**భారతీయ వెలుగు అందోలు:**
77వ జాతీయ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం అవరణలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జోగిపేట పట్టణంలో మాజీ సీఎం కేసిఆర్ నిర్మింపజేసిన డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కూడా జాతీయ జెండాను ఎగుర వేసిన ఆయన ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియ చేశారు. క్రాంతి కిరణ్ ఈ వేడుకలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పి. నారాయణ, డి.బి. నాగభూషణం, మాజీ ఎంపీటీసీ పట్లూరి శివ శేఖర్, మాజీ ఎంపీపీ రామ గౌడ్, జె.బాలయ్య, మాజీ సర్పంచ్ లు లింగాగౌడ్, ఎ.శంకరయ్య, ముద్దాయి పెట విజయ్, పార్టీ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం,సార శ్రీధర్, కుమార్, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, ఖాజా పాష, యెర్ర సాయిలు, రఫిక్, జహంగీర్ ఖాన్, జిన్నా విజయ్ కుమార్ తోపాటు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## రేకుర్తి పశ్చిమ జోన్ డివిజన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 26**
రేకుర్తి 20వ డివిజన్లో పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి సీట్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు గోలి కిష్టయ్య ముదిమడుల లక్ష్మీరాజం గోలి శంకరయ్య బండారి లక్ష్మీరాజం ఓదేలు బిజెపి సీనియర్ నాయకులు గంట నరసింహారెడ్డి గోదారి నరేష్ ప్రతాప్ రెడ్డి రాహుల్ నాంపల్లి శంకర్ విద్యాసాగర్ భూమయ్య ఐలయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని జనవరి 26**
మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంథనిలో కాలేజీ గ్రౌండ్ వద్ద గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ జెండాపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్

**– ప్రశంసాపత్రం అందజేసిన జిల్లా కలెక్టర్**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వైద్యరంగంలో వేములవాడకు చెందిన ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ ప్రజలకు అందిస్తున్న విశేష సేవలకు గుర్తించి సోమవారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 77వ గణతంత్ర వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ ఉత్తమ వైద్యుడిగా చీకోటి సంతోష్ కుమార్ కు తన చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. గత కొంతకాలంగా లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న సంతోష్ కుమార్ కు ఉత్తమ వైద్యుడిగా ప్రశంసా పత్రం రావడం పట్ల పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని జనవరి 26**
మంథని; ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు లో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కెట్ కమిటి చైర్మన్ కుదుదుల వెంకన్న ఆధ్వర్యంలో జెండా పై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,మార్కెట్ కమిటి డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలు --

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 26**
జమ్మికుంటలో అంగరంగ వైభవంగా సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం జమ్మికుంట పట్టణం నేడు ఆధ్యాత్మిక కాంతులతో, భక్తి పరిమళాలతో పరవశించింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని సత్యసాయి సేవా సమితి జమ్మికుంట ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
పుట్టపర్తి ప్రశాంతి నిలయం నుండి బయలుదేరిన పవిత్రమైన సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం, జమ్మికుంట పట్టణానికి చేరుకోవడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద రథానికి పూర్ణకుంభ స్వాగతం నిర్వహించి, అనంతరం చక్కటి కాన్వాయ్ తో, క్రమశిక్షణతో కూడిన బైక్ ర్యాలీను ఏర్పాటు చేశారు.



భజనలు, జయజయధ్వానాలతో రథం జమ్మికుంట పట్టణంలోని ప్రధాన పురవీధుల మీదుగా సాగుతుండగా, రెండు వైపులా నిలిచిన ప్రజలు స్వామివారిని దర్శించుకొని భక్తి పరవశు లయ్యారు. రథోత్సవం మొత్తం భక్తిశ్రద్ధలతో, శాంతి–ప్రేమ సందేశాలతో అద్భుతంగా సాగింది.
ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ,
“భగవాన్ శ్రీ సత్యసాయి బాబా స్వామి చెప్పిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే సమాజం నిజంగా అభివృద్ధి చెందుతుందని” తెలిపారు. స్వామివారి బోధనలు నేటి తరానికి దారి చూపే దివ్య సందేశాలుగా



నిలుస్తాయని పేర్కొన్నారు.
ఈ రథోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, వైద్యులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, యువతతో పాటు జమ్మికుంట పట్టణ ప్రజలు, బాటసారులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆవాస విద్యారణ్య పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన ఘోష్ ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. వారి క్రమశిక్షణ, శబ్ద సమన్వయం, దేశభక్తి భావం ప్రజల మన్ననలు పొందింది.
సుమారు 1500 మంది భక్తులు ఈ రోజు స్వామివారిని దర్శించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి పై భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు నిండుగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సమృద్ధిగా వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు.
ఈ రథోత్సవం జమ్మికుంట పట్టణంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, స్వామివారి ప్రేమ సందేశాన్ని ప్రజల హృదయాల్లో మరింత బలంగా నాటిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## 16వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పీఠానికి గురి

**– తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు**
**– ఎవరు నమ్మవద్దు : డాక్టర్ సురంజన్**

**భారతీయ వెలుగు ప్రతినిధి , జమ్మికుంట జనవరి 26**
జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఖచ్చితంగా పోటీ చేస్తున్నానని డాక్టర్ సురంజన్ స్పష్టం చేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారికి ఇదే తన హెచ్చరిక అని ఆయన గట్టిగా హెచ్చరించారు.
జమ్మికుంట అభివృద్ధే తన ధ్యేయం, లక్ష్యం అని పేర్కొన్న డాక్టర్ సురంజన్, నన్ను నమ్ముకున్న ప్రజలకు నా వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.



కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాయని వెల్లడించారు. వైద్య వృత్తి ద్వారా ఇప్పటివరకు అనేక మంది నిరుపేదలకు సేవలందించిన తాను, ఇకపై అభివృద్ధి దిశగా రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని తెలిపారు.
హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్?చార్జ్ ఒడితల ప్రణవ్ నేతృత్వంలో పనిచేయడమే తన



ధ్యేయమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ భావనలే తనకు మార్గదర్శకమని డాక్టర్ సురంజన్ అన్నారు.
16వ వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు పొనగంటి మల్లయ్య,సతీష్ రెడ్డి, దేశిని కోటి, వాసాల రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ పనుల్లో వేగం

**– 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు**
**– ఇప్పటికే పూర్తైన సైడ్ డ్రైనేజీ నిర్మాణం**
**– 10 కోట్లతో మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక పైప్లైన్**
**– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం నుండి బ్రిడ్జి వరకు చేపట్టిన రోడ్ల వెడల్పు పనుల్లో వేగం పెరిగింది. ఎన్నో దశాబ్దాలుగా పట్టణానికి చెందిన ప్రజలతోపాటు భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడగానే ప్రధాన సమస్యగా మారిన రోడ్ల వెడల్పు సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు పడ్డాయి. రోడ్ల వెడల్పు పనులతో పాటు సైడ్ డ్రగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.47 కోట్ల నిధులు కేటాయించగా, పనులు వేగంగా పూర్తి దిశగా సాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా ఆలయానికి వెళ్లే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఇప్పటికే దాదాపు పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తికావడంతో వర్షాకాలంలో నీటి నిల్వలు, మురికి సమస్యలు తగ్గే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గుడి చెరువులోని మూలవాగులో మురికి నీరు కలవకుండా ఉండేందుకు రూ.10 కోట్లతో పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పైపు లైన్ పూర్తయితే ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు చెరువు పవిత్రత కూడా కాపాడబడనుంది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, కూరగాయల కొమురయ్య, అబ్దుల్ రజాక్, మస్తాన్, తోటరాజు తదితరులున్నారు.

## ప్రజా సేవకే నా జీవితం.. వార్డ్ అభివృద్ధే నా లక్ష్యం..

**– 15వ వార్డు కౌన్సిలర్ బరిలో ఉన్న అభ్యర్థి**
**– (సత్యనారాయణ) చిట్టిబాబు**

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి :**
ప్రజా సేవ కోసం తన జీవితాన్ని దారపోయడానికి సిద్ధంగా ఉన్నానని, తన తల్లి ఆశీర్వాదం, మా నేత రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనరసింహంహ ఆశీస్సులతో తాను అంచలంచెలుగా ఎదుగుతూ వస్తున్నానని, ఇప్పటివరకు 17వ వార్డులో ప్రజా సేవతోపాటు వార్డు అభివృద్ధికి కృషి చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం 15వ వార్డును ఆదర్శవంతంగా తర్చిదిద్దాలనే లక్ష్యంతో తాను ఈ వార్డులో కౌన్సిలర్ పోటీ బరిలో నిలిచానని చిట్టబాబు స్పష్టం చేశారు. సోమవారం ఆయన జన్మదిన సందర్భంగా 17 వ వార్డుతో పాటు ప్రస్తుతం పోటీలో ఉన్న 15వ వార్డు ప్రజలు, ఆయన అభిమానులు ఆయన స్వగృహానికి వచ్చి జన్మదిన కేకు కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. నిలాంటివారు ఉంటే సమాజం బాగుపడుతుందని పలువురు





వాక్యానించారు. ఏది ఏమైనాప్పటికీ తన వార్డు సభ్యులే కాకుండా చుట్టుపక్కల వారు కూడా అభిమానంగా వచ్చి ఆయనకు కేకు తినిపించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాపై నమ్మకంతో ఇంతవరకు వచ్చి నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. 15వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని ఈ వార్డులో తనకు మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. ఈ వార్డులో ఉన్న ప్రతి ఓటరు తన విజయం కోసం తమకు తామే శ్రమిస్తున్నారని చెప్పడం కోసమేరుపు. ఇక్కడ గెలవడం ఖాయమని, ఈ విజయాన్ని వార్డు ప్రజలకే అంకితం ఇస్తానని అన్నారు. అలాగే తాను గెలిచిన అనంతరం వార్డుని ఆదర్శవంతగా తీర్చిదిద్దడమే కాకుండా వార్డు ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా తాను అండగా నిలబడి పరిష్కరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. తన తల్లి ఆశీర్వాదం..మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనకు పెద్దలు సూచనలు, సలహాలు ఇస్తే తప్పకుండా నేను అనుకున్నవన్నీ నెరవేర్చి తీర్థానని ఆయన గంట పదంగా చెప్పారు. ఎప్పటికీ వార్డు సభ్యులందరికీ అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా తీర్చడానికి తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

## రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు..

**భారతీయ వెలుగు –హుజురాబాద్:**
హుజురాబాద్ పారాబాయిల్డ్, రా రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోర్నపల్లి పరిధిలోని కేసీ కెనాల్ వద్ద యూనియన్ అధ్యక్షుడు ప్రతాప శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి, నాగరాజు, కుమారస్వామి, శీను, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 27, 2026

# రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అతికించడం రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడం.

**– హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు**





**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 26**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా సోమవారం లారీ అసోసియేషన్ కార్యాలయంలో వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అతికించడం జరిగినది. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఈ సందర్భంగా హుజరాబాద్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వేళల్లో కనిపించడం కోసం రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అతికించడం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా వాహనాలకు ఈ స్టిక్కర్లను భద్రతా నియమాలపై అవగాహన రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా వెనుక భాగంలో రిఫ్లెక్టివ్ టేప్స్/స్టిక్కర్లు అతికించడం రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి మరియు ప్రమాదాలను తగ్గించడానికి రేడియం స్టిక్కర్లు రాత్రి వేళల్లో లేదా పొగమంచు ఉన్నప్పుడు వాహనాలు స్పష్టంగా కనిపించడానికి ట్రాక్టర్లు, ట్రక్కులు మరియు ఆటోలకుసైకిళ్లు మరియు ఎడ్ల బండ్ల వెనుక భాగంలో వీటిని అతికించడం ద్వారా వెనుక నుండి వచ్చే వాహనదారులకు హెచ్చరికగా ఉంటుందిరాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడం.
రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వేళల్లో కనిపించడం కోసం రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు అతికించడం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా వాహనాలకు ఈ స్టిక్కర్లను భద్రతా నియమాలపై అవగాహన రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడం. ముఖ్యంగా వెనుక భాగంలో రిఫ్లెక్టివ్ టేప్స్/స్టిక్కర్లు అతికించడం రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి మరియు ప్రమాదాలను తగ్గించడానికి రేడియం స్టిక్కర్లు రాత్రి వేళల్లో లేదా పొగమంచు ఉన్నప్పుడు వాహనాలు స్పష్టంగా కనిపించడానికి ట్రాక్టర్లు, ట్రక్కులు మరియు ఆటోలకుసైకిళ్లు మరియు ఎడ్ల బండ్ల వెనుక భాగంలో వీటిని అతికించడం ద్వారా వెనుక నుండి వచ్చే వాహనదారులకు హెచ్చరికగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ ఓనర్లు మరియు డ్రైవర్స్ మరియు క్లీనర్స్ రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తులు నాగరాజు హోంగార్డు బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరా నగర్ కాలనీ లో అనారోగ్యంతో వ్యక్తి మృతి

**–అంత్యక్రియలకు ఆర్థిక సహాయం**
**–బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉమా శంకర్**



**భారతీయ వెలుగు , అందోలు (జనవరి 26)**
సంగారెడ్డి జిల్లా అందోల్ జోగిపేట మున్సిపాల్టీ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన కమ్మరి రమేష్ అనారోగ్యంతో ఆదివారం ఉస్మానియా ఆసుపత్రి లో మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉమాశంకర్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ధైర్యంగా ఉండాలని మృతుడి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొల్ల సంతోష్ యాదవ్, వంశీ, చిత్తరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి పిటిఎస్ లో గణతంత్ర వేడుకలు

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 26:**





ఎన్టిపిసి పిటిఎస్ లోని ఉద్యోగ గుర్తింపు సంఘమైన బిఎంఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘం కార్యాలయం వద్ద నాయకులు సాగర్ రాజు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గణతంత్ర ఆవిర్భావ విశేషాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు చల్ల సత్యనారాయణ రెడ్డి, వేముల రాములు, సత్తయ్య, పొగుల స్వామి, బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్(ఐఎన్టియూసి) కార్యాలయంలో నాయకులు ఆరెపల్లి రాజేశ్వర్, వేముల కృష్ణయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సువార్తన్ రావు, ఎస్.గోపాల్ రావు, గొల్లపల్లి సత్యనారాయణ, అరెల్లి సత్య నారాయణ, కొలిపాక మల్లయ్య, మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగిగా ఘన ప్రశంసలు అందుకున్న మున్సిపల్ సానిటరీ ఇన్ స్పెక్టర్ పి. మహేష్

**– ప్రశంస పత్రం అందజేసిన మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్**




**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట: జనవరి 26**
జమ్మికుంట పట్టణ పారిశుధ్య నిర్వహణలో తనదైన ముద్ర వేసుకుంటూ, నిరంతర సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న జమ్మికుంట మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పి. మహేష్ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ ఘనత జమ్మికుంట మున్సిపాలిటీకి, పారిశుధ్య విభాగానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చిందని పలువురు ప్రశంసిస్తున్నారు.
వార్డుల వారీగా చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించడం, రోజువారీ పారిశుధ్య పనులను పర్యవేక్షించడం, చెత్తను మూలంలోనే వేరు చేసే విధానాలను ప్రోత్సహించడం, అలాగే చెత్తను రెడ్యూస్ చేయడానికి చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాల ద్వారా పట్టణాన్ని పరిశుభ్రంగా నిలబెట్టడంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ అత్యున్నత పురస్కారం లభించిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ తెలిపారు.
ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ,
“పట్టణంలోని ప్రజల ఆరోగ్యం పరిరక్షించాలంటే పారిశుధ్య విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. మున్సిపల్ కార్మికులను సమర్థంగా సమన్వయం చేస్తూ, వార్డులలో చెత్త సమయానికి సేకరించి, ప్రజల ఆరోగ్యాలను కాపాడటంలో కీలకమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తుల్లో పి. మహేష్ ఒకరు. ఆయన సేవా నిబద్ధత ప్రతి ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తుంది” అని ప్రశంసించారు.
అంతేకాకుండా పారిశుధ్య పనుల్లో శుభ్రతతో పాటు క్రమశిక్షణ, బాధ్యతాభావం కలిగి పనిచేయడమే కాకుండా, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు మహేష్ చేపట్టిన ప్రచార కార్యక్రమాలు కూడా విశేష ఫలితాలను ఇచ్చాయని అధికారులు తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ, డ్రై--వెట్ చెత్త వేరు చేసే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు మరింత బలం చేకూర్చారని పేర్కొన్నారు.
ఈ పురస్కారం మహేష్‌కు అందడం ఎంతో హర్షనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో పురస్కారాలు అందుకొని మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆకాంక్షించారు.
అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చేతుల మీదుగా మహేష్‌కు తిరిగి ఘనంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని పలువురు అధికారులు, ఉద్యోగులు మహేష్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ తరహా గుర్తింపులు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతాభావాన్ని పెంచుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# రాజన్న ఆలయ ఉద్యోగుల సేవలకు ప్రశంసా పత్రాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఉద్యోగులు అందించిన సేవలకు గాను రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ తన చేతుల మీదుగా ఆలయ అర్చకులు గోపన్నగారి గణేష్, ఈఈ రాజేష్, డీఈ మధు రఘునందన్, ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ కు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న ఉత్తమ ఉద్యోగులకు రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

# వేములవాడ కోర్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జెండా ఆవిష్కరణ చేసిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**





**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ కోర్టులో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ జెండా ఆవిష్కరణ చేసి వందనం చేశారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయవ్యవస్థ పాత్రపై ప్రసంగించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన న్యాయవాదులు కోర్టు సిబ్బందికి బహుమతులను సీనియర్ సివిల్ జడ్జి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, క్రీడల కార్యదర్శి గుజ్జే మనోహర్, అడిషనల్ పిపి అవధూత రజనీకాంత్, ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, సీనియర్, జూనియర్

# మున్సిపల్ ఎన్నికలలో జాగృతి ద్వారా అవకాశం ఇవ్వాలని దరఖాస్తు.

**– జాగృతి అధ్యక్షురాలు అదేశిస్తే మున్సిపల్ లో పోటీ.**



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 26**
తెలంగాణ జాగృతి ద్వారా కరీంనగర్ నగర పాలక సంస్థ ఎన్నికలలో 12 వ డివిజన్ నుండి పోటీకి అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారిని ఐయిల్ల ప్రసన్న జాగృతి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ను కలిసి దరఖాస్తు చేసుకున్నారు.
జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతి ద్వారా ఇప్పుడు జరిగే మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయడం కోసం ప్రసన్నతోపాట చాలా మంది అభ్యర్థులు ముందుకు వస్తున్నారని జాగృతి రాష్ట్ర నాయకత్వం మున్సిపల్ ఎన్నికలలో పోటీ చెయ్యాలని నిర్ణయం తీసుకుంటే అవకాశాలు ఇవ్వాలని చాలా మంది తెలంగాణ ఉద్యమకారుల, వివిధ రంగాలకు చెందిన మేధావులు, ముఖ్యంగా యువత , మహిళల అభ్యర్థులు కూడ ముందుకు వస్తున్నారని,పోటీ చేసే అభ్యర్థులే కాదు ప్రజలు కూడ కవిత నాయకత్వాన్ని కోరుకుంటారనీ తెలిపారు.ఐయిల్ల ప్రసన్న వెంట తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, కోటి అదేవిధంగా తెలంగాణ జాగృతి నాయకులు రంగరవేణి లక్ష్మణ్, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, గర్శకుర్తి విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన భీమన్న, బద్దిపోచమ్మ ఆలయాలు

**– ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆలయ ఈవో ఎల్. రమాదేవి**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
సమ్మక్క--సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో వేములవాడ భీమేశ్వర ఆలయంతో పాటు బద్ది పోచమ్మ ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. మేడారం జాతరకు వెళ్లే ముందు వేములవాడకు వచ్చి స్వామి--అమ్మవార్లను దర్శించుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం.. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా దేవాలయం ముందు భాగంలోని రావి చెట్టు వద్ద ప్రచార రథం లో ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి భక్తులకు దర్శనాలను కల్పిస్తున్నారు. అదేవిధంగా బాలలయంగా రూపుదిద్దుకున్న భీమేశ్వర ఆలయంలో భక్తులు స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయం సహా అనుబంధ దేవాలయాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు..సోమవారం ఉదయం నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు స్వామివారిని 86,769 మంది భక్తులు దర్శించుకుని 8,345 కోడె మొక్కులు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్లలో త్రాగునీటి సదుపాయం, నీడ టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ ఉద్యోగులకు ప్రత్యేక డ్యూటీలు కేటాయించినట్లు ఆలయ ఈవో ఎల్. రమాదేవి తెలిపారు.

# అలోక్ హైస్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని జనవరి 26**






మంథని పట్టణం లోని అలోక్ హైస్కూల్ లో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు అనంతరం విదార్థులతో భారత దేశ సంస్కృతి తెలిపేలా నృత్యం, మరియు సామాజిక పాటలతో డాన్స్ చేస్తూ ఆర్మీ జవాన్, రైతుల దుస్తులు ధరించి వివిధ రకాల వేషధారణలతో అలరించారు ఆటల పోటీల లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ ప్రిన్సిపల్ శ్రీకాంత్,డైరెక్టర్ రమేష్, రిపోర్టర్ అంబటి నర్సింగ్,ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131